మనం ఉత్తరాంధ్ర

బుధవారం | 3 | జనవరి | 2018 | పేజీలు :12




7లో

ఆవేశానికి మూల్యం వ్యక్తి ప్రాణం

ప్రజల చెంతకు పాలన

- ప్రజల ప్రభుత్వం టీడీపీ
- పేదరికంలేని సమాజమే లక్ష్యం
- జన్మభూమి మాఊరులో మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు

జిల్లాలో గతంలో పనిచేసిన మంత్రులు ప్రజాప్రతినిధులు జిల్లాను వెనుకబాటులోకి నెట్టేసారని టీడీపీ ప్రజల ప్రభుత్వమని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని ప్రజల చెంతకు పాలన చేరువచేసేందుకే పది రోజులపాటు జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్నారని రాష్ట్ర రవాణా శాఖ, చేనేత జౌళి శాఖ గృహనిర్మాణ, మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు స్పష్టంచేసారు. మంగళవారం శ్రీకాకుళం రూరల్ మండలం బైరి గ్రామంలో ఐదవ విడత జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. (మనంప్రతినిధి శ్రీకాకుళం)



2లో

జన్మభూమిని ప్రారంభించిన మంత్రి



భీమునిపట్నం, మనం న్యూస్: జన్మభూమి – మావూరు ఐదో విడత కార్యక్రమాన్ని కాపులుప్పాడ గ్రామ పంచాయతీలో మంగళవారం రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇంటి స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించిన ధ్రువ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ కషిచేస్తుందని, గత జన్మభూమి కార్య క్రమంలో అర్జీలు పెట్టుకున్న లబ్ధిదారులకు పరిశీలించి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ఇంకా ఎవరైనా మిగిలి వుంటే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఈ మూడు సంవత్సరాల కాలంలో తెలుగు దేశం ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి కార్య క్రమాలు వివరించారు.

మాకేవి సంక్షేమ పథకాలు: మేము అర్హులమైనప్పటికి మాకు సంక్షేమ పథకాలు అందటం లేదని కొందరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి సభలో మంత్రి ముందు బాహాటంగానే తమ గోడు వెళ్లబోసుకున్నారు. అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.ఎంపిడిఓ కె.హరి ప్రసాదరావు ప్రత్యేక అధికారిగా నిర్వహించిన జన్మభూమి జిల్లా ప్రత్యేక అధికారి అనూరాధ, నియోజకవర్గ ఇంచార్జి చిక్కాల విజయ బాబు, ఎంపీపీ యరబాల కృష్ణవేణి, మాజీ ఎంపిపి గాడు వెంకటప్పడు, పట్టణ రూరల్ అద్యక్షులు డి.ఏ. ఎన్. రాజు, పాసి నరసింగరావు, యరబాల అనిల్ ప్రసాద్, బోర బంగారు రెడ్డి, పంచాయతీ సర్పంచ్ సంతోషి కుమారి, డిఆర్డీఏ పిడి సత్య సాయి శ్రీనివాస్, జన్మభూమి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

నిరసనలతో ప్రారంభమైన జన్మభూమి

విశాఖపట్నం : ఐదవ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమం మంగళవారం విశాఖ జిల్లాలో నిరసనలు, నిలదీతలతో ఆరంభమైంది. గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలు సమర్పించిన దర ఖాస్తులకు, చేసిన ఫిర్యాదులకు స్పందన లేకపోవడంతో జనం ఎక్కడికక్కడ నిరసనలు వ్యక్తం చేశారు. జిల్లాకు చెందిన రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు స్వంత నియోజక వర్గమైన భీమిలిలోనే ఆయనకు చుక్కెదురైంది. కాపులుప్పాడ గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మత్స్యకారులు తమను గృహాల మంజూరులో అన్యాయం జరిగిందంటూ ఏకంగా మంత్రినే నిలదీశారు. గృహాల కేటాయింపు, లబ్ధిదారుల ఎంపిక కూడా నిబంధనలకు విరుద్ధంగానే జరిగిందని మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పెందుర్తి నియోజక వర్గం వేపగుంటలో జరిగిన జన్మభూమి సభలో స్థానిక శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి .. **మిగతా 9వ పేజీలో**

ప్రజల చెంతకు పాలన







. (మనంప్రతినిధి శ్రీకాకుళం) : ప్రకాశం జిల్లా దర్శి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని జిల్లాలో శ్రీకాకుళం రూరల్ మండలం బైరి గ్రామంలో నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమానికి తాను హాజరైనట్లు తెలిపారు. అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమంలో ప్రాధాన్యత కల్పిస్తూ పేదరికంలేని సమాజమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారన్నారు. శ్రీకాకుళం ఎంపీడీఓ శైలజ అధ్యక్షతన జరిగిన జన్మభూమి మాఊరు గ్రామ సభలో మంత్రి మాట్లాడుతూ ఐదవ విడత జన్మభూమి కార్యక్రమానికి అధికార యంత్రాంగాన్ని తీసుకొచ్చి ప్రజల చెంతకు పాలన అందిస్తున్నామని తెలిపారు. అర్హులైనవారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగంచేసుకోవాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్రం రూ 16వేల కోట్లు లోటు బడ్జెట్‌లో ఉందని ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఎంతో అనుభవంగల ముఖ్యమంత్రిగా ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలన్ని అమలుచేస్తున్నామన్నారు. పది రోజులపాటువ వివిధ అంశాలపై నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో ప్రజలఅవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పింఛన్ల పెంపుదల, రైతుల రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు వంటి ఆనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. గర్భిణీలకు ప్రస్తుతం అందిస్తున్న వెయ్యిరూపాయల సాయాన్ని త్వరలో ఆరు వేలుగా పెంచడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన ఆదాయమంతా ఉద్యోగస్తుల జీతాలకు ఉద్యోగ విరమణ చేసిన వారి పెన్షన్‌ల చెల్లింపులకు మాత్రమే సరిపోతుందని అయినప్పట్టికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక కష్టాలను నెట్టుకొస్తూ ప్రజలు సంతోషపడే పాలన అందిస్తున్నారన్నారు. చంద్రన్న పెళ్లి కానుకగా త్వరలోనే బీసీలకు రూ 35 వేలు, ఎస్సీఎస్టీలకు 40వేలు, మైనార్టీలకు రూ 50వేలు వంతున అందిస్తామని రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రణాళికలతో ఆనేక కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. స్వచ్ఛబారత్ లక్ష్యంగా ఉధ్యమ స్పూర్తితో ముఖ్యమంత్రి చేపడుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జిల్లా వెనుకబాటు తనంలో ఉందని అందరూ చైతన్యవంతమై లక్ష్యాలు సాధన దిశగా ప్రతి మహిళ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని గౌరవాన్ని కాపాడాలన్నారు. ఎన్నివేల పెన్షన్‌లైనా అర్హులైన వారందరికీ అందిస్తామని అయితే తప్పుడు సమాచారంతో తప్పుడు ధృవపత్రాలతో పెన్షన్‌లు పొందే ఆలోచన చేయొద్దన్నారు. అప్పు తెచ్చైనా, తలతాకట్టు పెట్టైనా ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటామని, ప్రధానంగా రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు రుణమాఫీలు బకాయిలను త్వరలోనే వారి బ్యాంకు ఖాతాలకు జమచేసే చర్యలు చేపడతామన్నారు. ప్రతి పక్షానికి చెందిన కొంత మంది నాయకులు రేషన్‌కార్డు ద్వారా పంచదార, కిరోషిన్ ఇవ్వడంలేదని ప్రభుత్వంపై దుస్ప్రాచారంచేస్తున్నారని కిరోషిన్ పంపిణీ కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందని రాష్ట్రంలో ప్రజలకు 24 గంటలపాటు నిరంతర విద్యుత్ అందించడంతోపాటు ప్రతి మహిళలకు గ్యాస్ స్టౌవ్‌లు సబ్సిడీపై అందజేస్తున్నందున కిరోషిన్ పంపిణీ ప్రాధాన్యతను కేంద్ర ప్రభుత్వం తగ్గించి కిరోసిన్ పంపిణీ నిలిపివేసిందని తెలిపారు. పంచదారపై సబ్సిడీ సైతం కేంద్రం నిధుల నుంచి వస్తుందని వీటిపై సబ్సిడీలను ఎత్తివేసిందని అయినప్పట్టికీ ప్రజల అకాంక్షల మేరకు ఆర్థికంగా భారమైనప్పట్టికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జనవరి నెలనుంచి నిత్యవసర సరుకులతోపాటు పంచదారను అ ందించడమే కాకుండా ఫిబ్రవరి నెలనుంచి కేజీ కందిపప్పును రూ 40లకే నిత్యవసర సరుకులుగా అందిస్తామని స్పష్టంచేసారు. తల్లిగర్భంలో ఉన్న మొదలు పెరిగి పెద్దయ్యాక మృత్యవాతపడేంతవరకు అందరి మేలు కోరేలా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతో పాటు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తోందని అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ పాలన సాగిస్తోందని ఓట్లడిగే నైతిక అర్హత టీడీపీ ప్రభుత్వానికే ఉందన్నారు. అన్ని ప్రభుత్వంపై ఆధారపడకుండా గ్రామంలో ఉన్నత స్థాయిల్లో నిలిచిన వారు ఇతర రాష్ట్రాల్లోనూ, దేశాల్లో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడిన వారు తమ గ్రామానికి ఏదో ఒక రీతిలో సామాఇక బాధ్యతగా గ్రామాభివృద్ధికి కృషిచేయాలని ఆదిశగా గ్రామాలు సాధికారత చెందాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిచేందుకు ఎంతగానో కష్టపడి పనిచేస్తున్నారని అదే స్పూర్తితో మరింత ప్రగతి సాధిస్తామన్నారు. ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ చంద్రబాబును మహిళలంతా దీవించాలని ప్రజలకు వరం చంద్రన్న పాలన అని అన్నారు. 80 మంది రైతులకు బైరి గ్రామంలో రూ 18.89 లక్షలతో రతు రుణమాఫీచేయడం జరిగిందని అదే విధంగా ముగ్గురు రైతులకు రైతు రథాలను పంపిణీచేస్తున్నామని, అదేవిధంగా 55 కొత్త ఇళ్లను మంజూరుచేస్తున్నట్లు ఆమె వివరించారు. శతశాతంఓడీఎఫ్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు మహిళలంతా ఆత్మగౌరవం కాపాడేలా ప్రతి ఇంట మరుగుదొడ్డి నిర్మాణం జరపాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆర్థిఖ సాయాన్ని మహిళలంతా సద్వినియోగంచేసుకోవాలన్నారు. పార్లమెంట్ సమావేశాలు ఉన్నందున శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు జన్మభూమి మాఊరు కార్యక్రమానికి హాజరుకాలేకపోయారని అందరి సహకారంతో ప్రజల సంక్షేమ అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువచేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రతి కుటుంబం నెలకు రూ 10వేలు ఆదాయం పొందేలా అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లా యంత్రాంగం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి వారికి అభివృద్ధి ఫలాలు, సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని కుటుంబ వికాసమే , సమాజ వికాసం కోసం ప్రభుత్వ పథకాలు చేరువచేస్తున్నామన్నారు. జేసి కె.వి.ఎన్.చక్రధరబాబు మాట్లాడుతూ పది రోజులపాటు నిరంతరం జన్మభూమి మాఊరు కార్యక్రమం ప్రతి రోజు వినూత్న కార్యక్రమాలతో పది అంశాలపై నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రైతన్నకు భూపట్టా, ఇళ్లాలకి ఇళ్ల పట్టా లక్ష్యంతో జన్మభూమి కార్యక్రమాన్ని రూపకల్పన చేసి నిర్వహిస్తున్నామని ఇపట్టా పాస్ పుస్తకం గ్రామ సభలో అందించడం జరుగుతుందని రైతులు బ్యాంకులో రుణం పొందేందుకు అవకాశం అస్కారం కల్పిస్తున్నామన్నారు. అనంతరం రైతు రథం ట్రాక్టర్లను మంత్రి అచ్చెన్నాయుడు చేతులు మీదుగా లబ్దిదారులకు అందజేసారు. అదే విధంగా నూతనంగా రూ 7లక్షల నిధులతో నిర్మించిన అం గన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవితో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ముగ్గరు గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలను నిర్వహించడమే కాకుండా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. 14 మంది మహిళ సంఘ సభ్యులకు వడ్డీలేని రుణాల చెక్కులను రూ 45,30,000 చెక్కును మండల మహిళ సమాఖ్య సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయమ్మ, స్థానిక బైరి గ్రామ సర్పంచ్ ఎండు చిన్నారావు, జన్మభూమి మాఊరు కార్యక్రమానికి సంబంధించి శ్రీకాకుళం నియోజకవర్గ ప్రత్యేక స్పెషల్ ఆఫీసర్ విక్రాంత్ పాటిల్ ఆర్డీఓ బలివాడ దయానిధి , ఎంపీడీఓ శైలైజ, గొండు అసిర్పడు, చిట్టి మోహన్, శ్రీకాకుళం ఎంపీపీ గొండు జగన్నాధరావు, ఎంపీటీసీ సభ్యులు గొండు శంకరరావు, మండల తెలుగుయువత అధ్యక్షులుడాక్టర్ పంగ రమేష్, తహశీల్దార్ మురళి కృష్ణ, డీఎంఅండ్‌హెచ్ఓ సనపల తిరుపతిరావు, సీర రమణ, ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక మహిళలు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ముందుగా మాతెలుగు తల్లి మల్లెపుష్ప్వ దండ గీతంతో జన్మభూమి గ్రామ ప్రారంభించారు. గ్రామ సభకు హాజరైన మంత్రి అచ్చెన్నాయుడును స్థానిక సర్పంచ్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు స్థానిక మహిళలు కుంకుమదిద్ది, హారతులిచ్చి తనపాసులతో గ్రామ సభకు ఆహ్వానం పలికారు. గ్రామ సభ ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి హాజరై వారితో జన్మభూమి ప్రతిజ్ఞను చేయించారు.

రైతులకు ట్రాక్టర్లు పంపిణీ

మండలంలో స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జన్మభూమిమావూరు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వంగలపూడి అనిత రైతులకు సబ్సిడీపై మంజారు చేసిన రైతులకు ట్రాక్టర్లును పంపిణీ చేసారు. మంగళవారం వ్యవసాయశాఖ పివో శ్రీకాంత్ ఆద్వర్యంలో రైతులకు ట్రాక్టర్లు పంపిణీ చేసారు. నియోజవకర్గంలో సుమారు 64 ట్రాక్టర్లు వరకు రైతులకు పంపిణీ చేసినట్లు పివో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారుల, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, లాలం కాశీనాయుడు, బాబ్జీరాజు, వినోద్‌రాజు, కురందాసు నూకరాజు దేవవరపు శివ, నాగేశ్వరరావు, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కారించండి

నక్కపల్లి మనం న్యూస్ జనవరి 2 : మండలంలో జన్మభూమిమాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు నక్కపల్లి వచ్చిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు దృష్టికి జిల్లా అధికారి ప్రతినిధి మేడేటి శంకర్, సిసిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.అప్పలరాజులు పలు సమస్యలను తీసుకువెళ్లారు. నక్కపల్లిలో హామీ ఇచ్చిన డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, నక్కపల్లిలో చేనేత కార్మికులకు ప్రత్యేక పరిశ్రమను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నక్కపల్లి వారపు సంత ఆదాయాన్ని పూర్తిగా పంచాయితీకి అందచేయాలని, ఈ విధంగా పలు సమస్యలను మంత్రి దృష్టికి శంకర్ తీసుకువచ్చారు. ఈ మేరకు సిపిఎం అప్పలరాజు నక్కపల్లి 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా, డిగ్రీ కళాశాల ఏర్పాటు, యస్.రాయవరంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని సభలో ఉన్న గ్రీవెన్సు ద్వారా అందచేసారు. ఈ మేరకు జన్మభూమి జరుగుతున్న సభ వేదిక వద్ద తహశీల్దార్ రాణి అమ్మాజీ ఆద్వర్యంలో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేసారు. గ్రీవెన్సు సెల్ పెద్ద ఎత్తున దరఖాస్తులు చేరుకున్నాయి

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

సింహాచలంమనం : అడవివరం మహాత్మ జోతీభా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన బి.సి. బాలుర గురుకుల పాఠశాలలో 2002 నుండి 2008 సం॥రపు పూర్వపు విద్యార్థులు 1 లక్ష 10 వేల రూపాయలు విలువ గల 6 కంప్యూటర్లు, పుస్తకములు పాఠశాల డిజిటల్ లైబ్రరికి అందజేసారు. గురుకుల విద్యాలయాల కార్యదర్శి ఎ.కృష్ణమోహన్ సమక్షంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.బి.బి.రావు సిబ్బందికి అందజేసారు. పూర్వ విద్యార్థులకు కార్యదర్శి అభినందనలు తెలియజేసారు.అకాడమి గైడన్స్ ఆఫీసరు ఎస్.ఎస్.ఎన్.రాజు, అసిస్టెంట్ సెక్రటరీ ఎమ్.రామకృష్ణ, కె.శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

భూములపై సి.సి.ఎల్‌కు విన్నపం

సింహాచలం మనం: సింహాచలం దేవస్థానం భూ సమస్య కారణంగా వివాదంలో చిక్కుకున్న గ్రామకంఠ భూములు, స్మశానాలకు సంబంధించి అంశాలపై న్యాయం చేయాలని రాష్ట్ర చీఫ్ కమీషనర్ ఆష్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ అనీల్‌చంద్ర పునీతకు తెలుగుదేశం పార్టీ విశాఖ అర్బన్‌జిల్లా ఉపాధ్యాక్షుడు పాశర్ల ప్రసాద్, 72వ వార్డు అధ్యక్షుడు పిసిని వరహానరసింహం వినతిపత్రం సమర్పించినారు.

ప్రయాణికులకు సౌకర్యాలు అందించాలి: ఈడి రామకృష్ణ



(మనం ప్రతినిధి శ్రీకాకుళం)సంక్రాంతి సందర్భంగా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించి ఆర్టీసీ ఆర్థిక ప్రగతికి సహకరించాలని ఆర్టీసీ నెకరీజియన్ విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఎ. రామకృష్ణ పిలుపునిచ్చారు. శ్రీకాకుళం ఆర్టీసీ ప్రజా సంబంధాల అధికారి బి.ఎల్.పి.రావు మంగళవారం ఆర్టీసీ ఈడి రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసారు. ఈ సందర్భంగా సంక్రాంతి సర్వీసులు తీసుకోవాల్సిన చర్యలు పలు రూట్లలో ప్రయాణికుల రద్దీ, నడపాల్సిన అదనపు సర్వీసులు, తదితర అంశాలపై వీరు చర్చించారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ సర్వీసులు నడిపేలా యాజమాన్యం దృష్టి సారించాలని ఈడీ రామకృష్ణ పలు సూచనలు చేసారు. ఆర్టీసీ రామకృష్ణకు పుష్పగుచ్ఛం అందజేసి బి.ఎల్.పి.రావు అభినందించారు. అధికార యంత్రాంగం సూచనలు, సహకారంతో ప్రయాణికులకు మెరుగైన సేవలందించేలా చర్యలు చేపడతానని ఈ సందర్భంగా బి.ఎల్.పిరావు తెలిపారు.

వంజరిలో జన్మభూమి-మాఊరు

జి.మాడుగుల, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో బృహత్తరమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి గిరిజన ప్రాంతాలతో పాటు రాష్ట్రాన్ని ఎంతో అభివద్ధి పథంలో నడిపిస్తున్నారని మాజీమంత్రి రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు మత్యరాస మణికుమారి అన్నారు. మంగళవారం నాడు అయిదవ విడత వంజరి పంచాయతీ కేంద్రంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివద్ధి చేస్తున్న ప్రతిపక్ష పక్ష నేతలుకి ఇవేమీ కనపడలేదని ఆమె దుయ్యబట్టారు. అలాగే నిరుపేదలకు ఆదుకున్న ప్రభుత్వం తెలుగుదేశమేనని ఆమె అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పండుగలా నిర్వర్తించే ఈ కార్యక్రమంలో మీ యొక్క సమస్యలు చెప్పుకొని పరిష్కరించుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్. కనకాలమ్మ, తహశీల్దార్ పాడి పంతులు, అధికారులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



ఏం చేసారని ఓట్లేయాలి

వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) గడిచిన మూడున్నర ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకుమీరు ఏంచేసారని ఓట్లు వేయాలని వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ విమర్శించారు. మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో టౌన్ యూత్ అధ్యక్షులు కోరాడ రమేష్, మెంటాడ వెంకటస్వరూప్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పేడాడ ఆశోక్ రామారావు తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. జనం మీకు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. సాధించిన ఘనత ఏంటని మీకు ఓట్లువేయకపోతే ౹్రపజలు సిగ్గుపడాలని ప్రకటించడంలోనే మీ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని టీడీపీ నాయకులు గ్రహించినట్లేనని చిరంజీవినాగ్ స్పష్టంచేసారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తూ ఏ వర్గానికి మీరు న్యాయంచేసారో చెబితే మీకు ఎందుకు ఓట్లు వేయకూడదో ప్రజలు చెబుతారన్నారు. రైతులకు డ్వాక్రా మహిళలకు నిరుద్యోగ యువతను భూటకపు హామీలతో మోసంచేసిన ముఖ్యమంత్రిగా మీకు తిరిగి ప్రజలకు ఓట్లడిగే నైతిక అర్హత ఈప్రభుత్వానికి లేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో దోపిడిలకు పాల్పడి రాజధాని నిర్మాణం పేరుతో కోట్ల రూపాయలు అవినీతి తెలుగుదేశం ప్రభుత్వం కాదా అని మండిపడ్డారు. టీడీపీ అక్రమాలను అడ్డగించిన నిజాయితీగల అధికారులు మహిళ తహశీల్దార్లను సైతం అధికార దుర్వినియోగంతో శాసన సభ్యులు బౌతిక దాడులకు పాల్పడినప్పటికీ అధికారుల పక్షాన నిలబడక రాజ్యాంగాన్ని కాలరాసేలా మీ ప్రభుత్వం వ్యవహరించినందుకు ఓట్లు వేయాలని టీడీపీ ప్రభుత్వాన్ని నిలదీసారు. కేవలం అధికారం కోసం వెరోక పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను ఆర్థిక ప్రయోజనాల ఆశ కల్పించి సంతలో పశువులు కొనుగోళు చేసినట్లు టీడీపీలో చేర్చుకున్నందుకు మీకు ఓట్లు వేయాలా అని ఎద్దేవచేసారు. ప్రజలకు భూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కటైనా అమలుచేసారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని వారే తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. ప్రజా నాయకుడు జన నేత వైకాపా అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న పాదయాత్రలకు ప్రజలనుంచి లభిస్తున్న ఆదరణ చూసి ఈ తరహా ప్రకటనలు చేయడం సిగ్గు చేటన్నారు.

రసాబాసగా మారిన జన్మభూమి

గసమసల్యపై అరకు ఎమ్మెల్యే నిలదీత
హామీలకే పరిమితమైన జన్మభూమి

అరకులోయ, మనం న్యూస్: మండలంలోని చినలబుడు పంచాయితీ కేంద్రంలో సర్పంచ్ పూర్ణ అద్యక్షతన జన్మభూమి కార్యమ్రం ఎంపిడిఓ మల్లిఖార్జునరావు ఆద్వర్యంలో జరిగింది. అలాగే గన్నెల కేంద్రంలో తహశీల్ధార్ అరుణ, పంచాయితీ సర్పంచ్ కమల ఆద్వర్యంలో 5వ విడత జన్మభూమి జరిగింది. గన్నెల పంచాయితీలో ఎటువంటి రసాబసా లేకుండా కార్యక్రమం ప్రశాంతంగా జరిగినప్పటికీ, చినలుబడు పంచాయితీలో స్థానిక సమస్యలపై అధికారులను గిరిజనులు నిలదీసారు. దీంతో అధికారులు సమాధానం చెప్పలేక పోయారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఆందోళన చేసారు. సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, పాడేరు ఐటిడిఎ పిఓ రవిపట్టాన్‌శెట్టి కలుగజేసుకుని సమస్యలను పరిష్కారం జరుపుతామని హామీ ఇవ్వడంతో గిరిజనులు శాంతించారు. ఈ సదర్భంగా గత జన్మభూమి కార్యక్రమంలో తాము ఇచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని గిరిజనులు డిమాండ్ చేసారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లడంతో గ్రామంలో సోలార్ ద్వారా మంచినీటిని అందిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. మాలచింగ్రంలో పాటశాల భవనం ఏర్పాటు చేయాలని ఐటిడిఎ పిఓ దృష్టికి తీసుకుని వెళ్లగా, 5 లక్షల రూపాయలు వ్యయంతో పాఠశాల భవనం నిర్మిస్తామని, నిధులు సరిపోకుంటే పెంచుతామని హామీ ఇచ్చారు. త్రాగునీటి సమస్యలను గుర్తించి ఆయా పనులను తక్షణమే పూర్తి చేయాలని పిఓ అధికారులకు ఆదేశించారు. పనుల్లో ఎటువంటి నాణ్యతా లోపం ఉన్నా ఉపేక్షించేది లేదని, ప్రతి గిరిజనులు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, మరుగుదొడ్లపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు పిఓ ఆదేశించారు.

సమస్యలపై నిలదీస్తే చిందులు: గత జన్మభూమిలో తాము తెలిపిన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని రేషన్, పించన్లు, త్రాగునీటి వంటి సమస్యలు గిరిజనులు ఎమ్మెల్యేకు నిలదీస్తే పరిష్కరించాల్సిన శాసన సభ్యుడు గిరిజనులపై చిందులు వేసారు. తమ సమస్యలను పరిష్కరించండి మహాప్రభో అంటూ ప్రశ్నించిన వారిని ఎమ్మెల్యే కిడారి సర్వేవ్వరరావు ఎగతాలి చేస్తూ ఏం నన్ను కొడతారా,... నన్ను చంపుతారా అంటూ చిందులు వేసారు. సమస్యలు పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే గిరిజనులపై చిందులు వేయడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం సరికాదు: బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని సిపిఎం నాయకులు కిల్లు సురేంద్ర, రామారావు, సర్పంచ్ పూర్ణ ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికే విద్య, ఉద్యోగాల్లో నిజమైన గిరిజనులు వెనుకబడి ఉన్నారని, బోయలను ఎస్టీల్లో చేర్చితే మరింత నష్టం వాటిల్లుతుందని వాపోయారు. ఎస్టీ జాబితాలో చేర్చే ఆలోచన విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ రవిపట్టాన్‌శెట్టి, ఎంపిపి అరుణకుమారి, ఆర్‌డిఓ వేణుగోపాల్, ఎంపిడిఓ మల్లిఖార్జునరావు తదితర్లు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలున్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

ఉత్తరం ఎమ్మెల్యే సహకారంతో వార్డు అభివృద్ధి

టిడిపి మహిళానేత కాండ్రేగుల అమ్మాజీ



విశాఖపట్నం,మనంన్యూస్ ఉత్తర నియోజవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు సహకారంతో 32వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వార్డు మహిళా విభాగం అధ్యక్షురాలు కాండ్రేగులఅమ్మాజీ అన్నారు. మంగళవారం తన స్వగృహంలో ఆమె మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా రాజు బాద్యతలు చేపట్టిన నాటినుండి వార్డులోని సమస్యల్ని ఆయన దృష్టికి తీసుకువెళ్ళామని ప్రణాళిక ప్రకార వాటి పరిష్కరానికి ఆయన చొరవచూపుతున్నారన్నారు. జగ్గారావుబ్రిడ్జి ఎదురుగ వున్న మార్కెట్‌లో నూతనంగా షాపుల నిర్మాణానికి రూ.49.50లక్షలు మంజూరుచేసారని వ్యాపారులకు ఎంతో ప్రయోజనకారిగా వుండే విధంగా దీనిని తీర్చిదిద్దుతామన్నారుగౌరీ పరమేశ్వరుల కాయగూరల వర్తకుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలిగా వున్నఈసమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే నిధులు మంజూరుచేసారన్నారు తాను సేవాబావంతోనే టిడిపిలో కొనసాగుతున్నానని, ప్రజాప్రతినిధులు సహకారంతఎంతోమందికి తనవంతు సాయం చేయగ లుగుతున్నానని వివరించారు. 25మందికి బ్యాంకుల సహకారంతో ముద్రారుణాల్ని మంజూరుచేసారని అన్నారు మహిళలల స్వయంసమృద్ధి సాదించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన డ్వాక్రా సంఘాలో తాను క్రియశీలక పాత్ర పోషిస్తున్నానని తెలిపారు.చంద్రన్నభీమా బాండ్లను వార్డులోని లబ్దిదారులకు అందజేసామన్నారు.ఇంకా ఎవరైనా అర్హులు వుంటే దరఖాస్తుచేసుకోవాల సూచించారు. పేదలకు, మహిళలలకు చంద్రబాబు ప్రభుత్వం అమలుచేస్తోన కార్యక్రమాల్ని వార్డులో ప్రచారం చేస్తున్నామని, అర్హులైన వారికి వాటిని అందేవిధంగ పలు కార్యక్రమాలు చేపడుతున్నామని అమ్మాజీ అన్నారు. వార్డులో టిడిపి బలంగా వుందని స్థానిక సమస్యల్ని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళుతున్నామన్నారు. వార్డులోని ప్రజలందరికి రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందజేయాలన్నదే తన ధ్యేయమని అమ్మాజీ తెలిపారు

పారదర్శకతకే రిజిష్టార్ కార్యాలయంలో పెద్దపీట

జిల్లా రిజిష్టార్ కె.ఆనందరావు

విశాఖపట్నం,మనంన్యూస్‌జిల్లా రిజిష్టార్ కార్యాయంలో వివిధ రిజిస్ట్రేషన్ పనులుకోసం వచ్చేవారు గతంలో గంటల తరబడి వేచి వుండేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఉద్యోగులకు మామ్ముళ్ళు ఇచ్చే అవకాశం కూడ లేదు. జిల్లా రిజిష్టార్‌గా కె.ఆనందరావు బాద్యతలు చేపట్టిన తరువాత కొన్ని సంస్కరణలు చేపట్టారు. కార్యాలయంలో అవినీతిని తగ్గించడంతోపాటు, వివిధ పనులమీద వచ్చే ప్రజలకు సంబందించి ఇబ్బందులుతొలగించడానికి కొన్ని చర్యలు చేపట్టారు. సమర్దఅధికారిగా పలు అవార్డులు పొందిన ఆయన ఉద్యోగుల్లో క్రమశిక్షణ నెలకొల్పడానికి చేపడుతున్న కార్యక్రమాల అన్ని శాఖలకు ఆదర్శంగా నిలుస్తోన్నాయి. ప్రతివారం క్రమతప్పకుండా సమీక్షలు నిర్వహిస్తున్నారు. రిజిస్ట్రేషన్ పనులు త్వరితగతిన పూర్తికావడంతో ప్రభుత్వానికి బాగా ఆదాయం సమకూరుతుంది. ప్రభుత్వ ఆదాయాన్ని మరింత పెంచ ఆయన కొన్ని చర్యలు తీసుకుంటున్నారు. అనుమానస్పదంగా వున్న డాక్యుమెంట్ల విషయంలో అప్రమత్తమై వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేస్తున్నారు. దీంతో తప్పుడు పద్దతుల్లో రిజిస్ట్రేషన్ చేయాలనుకొనే వారికి అడ్డుకట్టపడుతుంది. విధి నిర్వహణలో ఆయన సమయపాలనపలు ప్రభుత్వాధికారులకు ఆదర్శంగా నిలుస్తోందనే చెప్పాలి. ఉదయం 9గం.లకే విధులక హాజరుకావడంతో సిబ్బందికూడ ఆయన మార్గంలోనే పయనిస్తోన్నారు. గతంలో ఈకార్యలయంల ప్రతి



చిన్నపనికి సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. జిల్లా రిజిష్టార్‌గా ఆనందరావు బాద్యతలు చేపట్టిన తరవాత అవినీతిపాలన అందించడానికి చేస్తోన్న కృషి మంచి ఫలితాలు ఇస్తోంది.

గ్రామంలో పర్యటించి సమస్యలు గుర్తించండి

సర్పంచ్ మహాలక్ష్మినాయుడు




సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ మహాలక్ష్మినాయుడు

తుమ్మపాల (అనకాపల్లి), మనం న్యూస్ : గ్రామంలో పర్యటించి సమస్యలను గుర్తించాలని తుమ్మపాల గ్రామ సర్పంచ్ చదరం మహాలక్ష్మినాయుడు అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీలు, ఏఎన్ఎంల ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జన్మభూమి ఊరుగనున్న నేపధ్యంలో ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామంలో మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని అన్నారు. అలాగే సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యుడు కంకణాల ఆదిమూర్తి, దేవర వెంకటఅప్పారావు, ఉప సర్పంచ్ ముత్యాల నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రత్యేకాధికారి సాయి రామ్

(జలుమూరు మనం ప్రతినిధి) ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికే మంజూరు చేయడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా విద్యాధికారి ఎం. సాయి రామ్ అన్నారు. ఎంపీడీవో పడాల వాసుదేవరావు ఆధ్వర్యంలో మంగళవారం జోనాంకి, చల్లవానిపేట పంచాయతీలలో ''జన్మభూమి -మీఊరు'' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హతగల వారికే అందజేయడం జరుగుతుందని, అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను సభ దష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ సమస్యల పరిష్కార మార్గం చూపించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచగ్రామాలుగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాశీల్దార్ ప్రవల్లిక ప్రియ ఆధ్వర్యంలో లింగాల వలస, రాణ పంచాయతీలలో జన్మభూమి-



మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వెలమ చంద్రభూషణరావు, మండల జన్మభూమి కమిటీ అధ్యక్షుడు బగ్గు గోవిందరావు, సర్పంచులు పంచిరెడ్డి లలిత కుమారి, దుంగ రమణమ్మ, సర్పంచ్ ప్రతినిధులు తర్ర పార్థివ రావు, కూన వీరనాయుడు, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు



చంద్రకానుకులు పంపిణి దృశ్యం

(సరుబుజ్జిలి, మనంన్యూస్) అర్హులందరీకి సంక్షెమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని వీటిని అందరూ సద్వినియెగాం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి బి. శ్రీహరి కోరారు. మంగళావారం గోనిపాడు , బప్పాడాం, ఇసుకలపాలెం, పెద్దసవలాపురం,మూల సమాపురం గ్రామలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భమాగా అర్హలైన అందరికి సంక్రాంతి చంద్రన్న భీమా కానుకులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.పావని ఇఒపిఆర్‌డి.విజయబాస్కర్ మండల జన్నభూమి కమిటి సభ్యులు సూర్యం తాహశీల్ధార్ జేమ్స్ ప్రబాకర్ తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సికోక్ల్



(కవిటి.మనంప్రతినిధి). శ్రీకాకుళంజిల్లా కవిటి మండలంలో స్వచ భారత్ కార్యక్రమం జరిగింది.తదుపరి ఎమ్.పి.పి.శ్రీమతి బెందాళం.కిరణ్ కుమారి అధ్యక్షుతన జరిగిన సమావేశంలో కిరణ్ కుమారి మాట్లాడుతూ స్వచభారత్ లో గంగా కవిటిలో శతశాతం మరగుదొడ్లు నిర్మాణానికి కషి చేస్తూ స్వచ సిక్కోల్ స్వచకవిటి గా మార్చుతాము అని తెలిపారు.అనంతరం ఎమ్.పి.డి.ఓ. రామకషా?రావు మాట్లాడుతూ స్వచకవిటిగా మార్పు తేవడానికి మావంతుగా కషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండవ.చంద్రశేఖర్,ఎ.ఎ మ్.సి .వైస్ చైర్మన్ సీపాన.రమణమార్తి, బెందాళం. జయప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ



ఎంపీపీ చేతుల మీదిగా చంద్రన్న కనుకల దృష్యం

భీమునిపట్నం, మనం న్యూస్: సంక్రాంతి పర్వదినం సందరేంగా మూలకుద్దు గ్రామంలో తెలుపురంగు రేషన్ కార్డుదారులకు ఎంపీపీ యరబాల కృష్ణవేణి చేతుల మీదుగా చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ధరలు దష్టిలో పెట్టుకుని పేద ప్రజలు సంతోషంగా పండగ చేసుకోవాలని తలంపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పథకం ద్వారా సంక్రాంతి కానుకలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సరగడ అప్పారావు, టిడిపి సీనియర్ నాయకులు యరబాల అనిల్ ప్రసాద్, గ్రామ సర్పంచ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్లాస్టిక్ వాడకం నివారిద్దాం

కళాశాల విద్యార్ధులతో ర్యాలీ

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) జీవవరణానికి మానవ మనుగడకు ఎంతో నష్టదాయకమైన ప్లాస్టిక్ వాడకాన్ని , పాలథిన్ కవర్ల వినియోగాన్ని ఉధ్యమ స్పూర్తితో పూర్తిగా నివారిద్దామని విద్యార్దులు పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం స్థానిక సన్ డిగ్రీ కళాశాల విద్యార్దులు, యాజమాన్య ప్రతినిధులు అధ్యాపకులుతో కలిసి స్థానిక సూర్యమహల్ కూడలి వరకు ప్లకర్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూర్యమహల్ కూడలి వద్ద ప్లాస్టిక్ నివారిద్దామంటూ ప్రజలకు ఛైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక వినియోగం వల్ల ఎన్నో అనర్ధాలు సంభవిస్తున్నాయని ప్రకృతిలో సైతం ఆనేక మార్పులు చోటు చేసుకుంటూ ప్రతి కూల వాతావరణ పరిస్థితులు ఏర్పడుతూ ఎన్నో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. ఉధ్యమ స్పూర్తితో అందరూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సన్ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, యాజమాన్య ప్రతినిధులు ఎల్ .రమేష్, పి. జయరాం, పి. మురళికృష్ణతోపాటు విద్యార్ధిని విద్యార్దులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ కవర్ల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీనిధితో సంక్రాంతి సంతోషం నింపింది



విజేత ఏ.వి.రమణకు బంగారు నక్లెస్‌ను అందజేస్తున్న దృశ్యం

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) శ్రీకాకుళం పట్టణం గుడివీధికిచెందిన ఏ.వి.రమణ ఇటీవల శ్రీనిధి షాపింగ్ మాల్‌లో కుటుంబ సభ్యులతో కలిసి వస్త్రాలు కొనుగోళుచేసిన సందర్భంగా ఇచ్చిన గిఫ్ట్ కూపన్‌తో డ్రాలో బంగారు నక్లెస్ విజేతగా నిలిచారు. మంగళవారం శ్రీనిధి షాపింగ్‌మాల్ పార్టనర్స్ పి. రమేష్‌బాబు, వెంకటరాజు సమక్షంలో విజేత ఏ.వి.రమణకు ముఖ్య అతిధి వైశ్యరాజు ధనలక్ష్మీ చేతులు మీదుగా బంగారు నక్లెస్‌ను అందజేసారు. సంక్రాంతి మా ఇంట శ్రీనిధి సంతోషం నింపిందని విజేతలు సంతోషం వ్యక్తంచేసారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ యాజమాన్య బృందం పండుగ సందర్భంగా అన్ని రకాల వస్త్రాలపై పది శాతం వరకు డిస్కౌంట్‌తో విక్రయాలు జరుపుతున్నామని అందరూ మెచ్చే వస్త్రాలను అందుబాటు ధల్లో విక్రయాలుచేస్తున్నామని ఆదరించాలని కోరారు. అదే విధంగా జనవరి 7 న ఒక డ్రా, 14న మరో డ్రా నిర్వహించి విజేతలకు స్కూటీ , బైక్‌లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంల పలువురు పట్టణ వ్యాపార ప్రముఖులు, స్థాణికులు పాల్గొన్నారు.

ఆదిత్యుని ఆలయ బారికేడ్లకు రూ.లక్ష విరాళం

మండవిల్లి రవి

(మనం ప్రతినిధి అరసవల్లి) ప్రత్యక్ష నారాయణుడు ఆరోగ్య ప్రధాత అరసవల్లి ఆదిత్యుని బారికేడ్లకు పట్టణానికిచెందిన మండవిల్లి రవి ఆధ్వర్యంలో మీనా , తాయారమ్మ మౌతికలు రూ లక్ష విరాళాన్ని అందజేసారు. మంగళవారం స్థానిక అరసవల్లి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఇఓ కె. శ్యామలాదేవికి లక్ష విరాళాన్ని దాతలు అందజేసారు.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ మాట్లాడుతూ సూర్యనారాయణమూర్తి రథసప్తమి వేడుకలకు రాష్ట్రం నలుమూలలనుంచి కాకుండా దేశవ్యాప్తంగా అశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తారని భక్తుల సౌకర్యం కోసం ఆలయ బారికేడ్లకు లక్ష విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇప్పటికే రథసప్తమి ఏర్పాట్లు ముమ్మరంచేస్తున్నామని ఆదిత్యుని దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందని ఈఓ శ్యామలాదేవి వివరించారు. అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ రథసప్తమి అర సవల్లి సూర్యనారాయణమూర్తికి భక్తి శ్రద్దలతోకానుకలు సమర్పిస్తే కుటుంబం ఆరో గ్యంతోపాటు సకల శుభాలు శిద్ధిస్తాయని తెలిపారు. ఈమేరకు ఆదిత్యుని ఆల యానికి రూ లక్ష విరాళాన్ని అందజేసిన దాతలను అర్చకులు, ఈఓ, అభి నందించారు.



ఆదిత్యుని బారికేడ్ల నిర్మాణానికి రూ లక్ష అందజేస్తున్న దృశ్యం

మత్స్యకారులకు వైకాపా నేత సనపల మద్దతు

విశాఖపట్నం,మనంన్యూస్ః మత్స్యకారుల్ని ఎస్టీజాబితాలో చేర్చాలని గతవారంరోజులుగా జివిఎంసి ఎదుట గాం దీవిగ్రహం వద్ద మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆద్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహరదీక్ష శిబిరాన్ని మంగళవారం ఉత్తర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త సనపల చంద్రమౌళి సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, వైకాపా అధికార ంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారుల్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామ న్నారు. సముద్రం మీదే ఆదారపడి లక్షలాది మంది మత్స్యకారులు జీవిస్తున్నారని వారి సామాజిక,రాజకీయ అభివృద్దికి దోహదప డాలంటే ఎస్టీజాబితాలో చేర్చడం ఒక్కటే మార్గమని అన్నారు.ఎన్నికల ప్రణాళికలలో అనేక హమీలు ఇచ్చిన టిడిపి నేతలకు ఇప్పుడు అవి గుర్తుకురావడంలేద అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమానికి చిత్తశుద్దితో కృషిచేసే పార్టీ వైకాపా మాత్రమేనని సనపల అన్నారు. పార్టీ సమన్వయకర్తలు సత్తిరామాకృష్ణరెడ్డి, మహిళావిభాగం అధ్యక్షురాలు గరికిన గౌరిలు పాల్గొన్నారు.

కుటుంబ వికాసంతోనే సమాజ వికాసం

ఆమదాలవలస, మనంప్రతినిధి: సమాజం పూలవనం లాంటిదని,పూలవనం లోని ప్రతీపవ్వు ఒకవ్యక్తి, శక్తి, వ్యక్తివికాసంతోనే కుటుంబం వికసిస్తుంది.కుటుంబవికాసంతోనే సమాజవికాసం ప్రకాశించేస్తూందని ఆమదాలవలస మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు.మంగళవారం ప్రభుత్వం జన్మభూమిమాఊరు కార్యక్రమం ను ఘనంగా ప్రారంభించారు.ఈ సంధర్బంగా మున్సిపాలిటీ లో గల1,12 వవార్డు తిమ్మాపురం,లక్ష్మీనగర్‌ల లో నిర్వహించారు.ఈ సంధర్బంగా పాల్గోన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ కుటుంబవికాసమే సమగ్రరాష్ట్ర వికాసం సంపూర్ణ దేశ వికాసం అని తద్వారా రాష్ట్రం,దేశం లోని అన్నిప్రాంతాలలో అన్నిరంగాలు అభివృద్ధి తో విరగబూస్తాయని, ఆర్దికవృద్దితో ప్రతీ కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబవికాసానికి 15 సూత్రాలను ప్రవేశపెట్టారని వివరించారు.జన్మభూమి కార్యక్రమం ద్వారా కుటుంబవికాసానికి అంకితమవుతూ మనందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సంధర్బంగా పలువురుకి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము,ఎఈ లు శ్రీనివాసరావు,ఏడుకొండలు ఆర్ఐ టి.గోవిందరావు,కౌన్సిలర్ల్ సంపదరావు మురళీ,దుంపలశ్యామలరావు పట్టణ జన్మభూమి కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్,బోయిన సునీత తదితరులు పాల్గోన్నారు.

జీవనభద్రతకే పెద్దపీట

ఆమదాలవలస,మనంప్రతినిధి: స్వతంత్ర భారతావని లో పేదరికం అంతరించలేదని,దీనివల్ల తమ ప్రభుత్వం పేదరిక నిర్మూలనతో పాటు మానవ జీవన భద్రతకు పెద్దపీటవేస్తూందని ప్రభుత్వవిప్ కూన రవికుమార్ అన్నారు.మంగళవారం ఆమదాలవలస మండల పరిదిలో గలమునగవలస,తొగరాం,సైలాడ,చీమలవలస లో జన్మభూమిమాఊరు కార్యక్రమాలను విప్ ప్రారంభించారు.ఈ సంధర్బంగా పాల్గోన్న ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, కళాకారుల జీవన మనగడను దృష్టిలో ఉంచుకొని జీవనోపాది మెరుగు పడేందుకు జీవన భద్రత కోసం ఎన్‌టిఆర్ భరోసా ప్రవేశపెట్టారని, ఉపాది, ఉద్యోగ, శాంతి భద్రతలతో పాటు సమాచార సాంకేతిక విజ్ఞానం తోపాటు ప్రతీ కుటుంబం ఆర్దికంగా నిలదొక్కుకో నేందుకు కనీస ఆదాయం పదివేలు రుపాయలు సమకూరేల ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రణాళికలు తయారుచేసారని తెలిపారు .రానున్న కాలంలో మరింత పురోగతి,ప్రగతి సాదించేందుకు కృషి చేస్తూన్నరని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి తమ్మినేనే శారద,సర్పంచులు కోట వెంకట రమణ, జి.పార్వతి,పి.లక్ష్మీ టి.భారతమ్మ లతో పాటు ఎమ్‌పిడివో అభీభ్, టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ ,జిల్లా టిడిపి మహిళవి భాగం అద్యక్షురాలు మెట్ట.సుజాత,రాష్ట్ర కనీస వేతన సంఘం బోర్డు కమిటీ సభ్యులు కోట గోవిందరావు,గొర్లె సూర్యం ౧ పాల్గోన్నారు.

ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చాం

అభివృద్ధి సంక్షేమం ప్రజలకు చేరువ చేసాం

అవినీతిలేని అభివృద్ధి అందిం

జన్మభూమి మాఊరు

కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షులు

మాదారపు వెంకటేష్



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మంజూరుచేసి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చామని టీడీపీ నగర పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ స్పష్టంచేసారు. మంగళవారం నగర పాలక సంస్థ బలగ డివిజన్‌లో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ జీవరత్నం అధ్యక్షతన జరిగిన ఐదవ విడత జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఆరోగ్యం బాగుంటే సమాజం బాగుంటుందని అదే స్ఫూర్తితో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని గడిచిన మూడున్నర ఏళ్లుగా ఆర్థిక పరమైన ఇబ్బందులను అధికమించి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకిచ్చిన హామీలను అమలుచేస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేయడం జరుగుతందని తెలిపారు. శ్రీకాకుళం శాసన సభ్యురాలుగా ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ప్రజల కోసం వారికి మెరుగైన మౌళిక వసతులు కల్పించేందుకు జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు శ్రమిస్తున్నారని నెంబర్ 1 ఎమ్మెల్యేగా ప్రత్యేక గుర్తింపు పొంది మీ అందరి అభిమానాన్ని పొందారని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని స్పష్టంచేసారు. ప్రతి వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వడంతోపాటు అన్ని డివిజన్‌ల్లోనూ ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే ఎంతగానో కృషిచేస్తున్నారన్నారు. సమస్యలకు భయపడి పారిపోయే ప్రభుత్వం కాదని అర్హులైన వారందరికీ పెన్షన్‌లు , ఇళ్లు సంక్షేమ పథకాలు ఎటువంటి అవినీతి అక్రమాలు లేకుండా అభివృద్ధి పథకాలను చేరువచేస్తున్నామని తెలిపారు. ప్రజల వద్దకు పాలన అందించేందుకే అధికార యంత్రాంగాన్ని సైతం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ముఖ్యమంత్రి బాగస్వామ్యం చేస్తున్నారని ప్రజల సూచనలు సహకారంతో వారు మెచ్చే పాలన అందిస్తామని తెలిపారు. 1,2,4,5 డివిజన్‌ల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో నగర జన్మభూమి కమిటీ నాయకులు మాదారపు వెంకటేష్‌తోపాటు చిట్టి నాగభూషణం, ఇప్పిలి తిరుమలరావు, గుమ్మా నాగరాజు, చిట్టి రాము, మూకళ్ల సింహాద్రి, రెడ్డి సూర్యనారాయణ, రెడ్డి శంకరరావుతోపాటు బరాటం గుప్తా, ఎస్.వి. రమణమాదిగ, శిల్లా శ్రీనివాసరావు, బస్వా రాజేష్‌రెడ్డి, బుర్రి మధుసూధనరావు, పెద్ది భరణి కుమార్,తోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే మృణాళిని

జన్మభూమిలో చీపురుపల్లి, మనం న్యూస్: ప్రజా సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ కిమిడి మృణాళిని అన్నారు. మంగళవారం మండలంలోని నిమ్మల వలస గ్రామంలో ప్రారంభమైన ఐదో విడత జన్మభూమిలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీను నేరవేర్చారన్నారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందాలని జన్మభూమి కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. పేద ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం ఒక్క టీడీపీయేనని కితాబిచ్చుకున్నారు. ఈ సందర్భంగా చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో రూ. 41.35 లక్షల నిధులతో నిర్మించిన అదనపు గదులను ఆమె ప్రారంభించారు. ముందుగా మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన సామూహిక సీమంతాలు కార్యక్రమాల్లో ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ మీసాల వరహాల నాయుడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రౌతు



కామునాయుడు, ఆర్ఇసీఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, టీడీపీ నాయకులు కిమిడి నాగార్జున, ఎంపీడీవో రామకృష్ణ, తహాసిల్దార్ ముక్తేశ్వరరావు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి ప్రారంభం

నక్కపల్లి మనం న్యూస్ జనవరి 2 : ఆంధ్రప్రదేశ్ 201819 బడ్జెటు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడ అన్నారు. ఈమంగళవారం నక్కపల్లి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జన్మభూమిమావూరు కార్యక్రమానికి మంత్రి యనమల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందేహాన్ని అధికార్లు చదివి విన్నవించారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యనమల మాట్లాడుతూ ఎప్పుడు నుంచే డిగ్రీ కళాశాల పెండింగ్‌లో ఉంది.నావంతు సహాయం అందిస్తాన్నారు.పాయకరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిత పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అనితను అభినందించారు.నియోజకవర్గంఅభివృద్ధికి తన సహాకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఉంటాయని, సమస్యలు వుంటే బాధ్యతగా పరిష్కరించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంటుందన్నారు.ముఖ్యమంత్రి చందబాబు నాయుడు,ప్రభుత్వం సమస్యలు పరిష్కార బాధ్యత తీసుకున్నారన్నారు. సమాజంలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని,సమస్యలు లేని సమాజాన్ని సృష్టించి సమాజమంతా ఆనందంగా,సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఏకైక లక్ష్యమన్నారు. ఏ కార్యక్రమం చెయాలన్నా డబ్బులు కావాలన్నారు. తను రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో ఊరు బాగుకోసం అడిగేవారని ఇప్పుడు వ్యక్తిత సమస్యలు గురించి అడుగుతున్నారన్నారు.ఇండ్లు నిర్మించుకునేందుకు పట్టణాల్లో 3లక్షలు,గ్రామాల్లో లక్షా యాభైవేలు మంజూరుచేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో దాదాపు 2400 కోట్లతో 1,53,000లు ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు.వ్యవసాయంపై ఆదారపడి ఎక్కువ మంది జీవిస్తురని, ఎన్ని వేల కోట్లు ఖర్చు అయినా పోలవరం ప్రాజెక్టు



పూర్తిచేయడానికి ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు.ప్రాజెక్టు పూర్తి అయితే రైతు,పేద వారి కళ్లలో ఆనదం చూస్తామన్నారు. ఒక పార్టీ పోలవరం ప్రాజెక్టు కోసం పాదయాత్ర చేస్తున్నామంటే,మరో పార్టీ ప్రాజెక్టు పూర్తికాదని మాట్లాడుతున్నారని,చిత్తశుద్దిలేని పార్టీలు రాష్ట్రంలో ఉన్నాయని వారి మాటల నమ్మవద్దన్నారు.అర్హులందరికి రేషన్,ఫించన్,ఇండ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే 2018-19 బడ్జెట్ రూపొందిస్తున్నట్లు తెలిపారు.అన్ని సమస్యలు పరిష్కారంకోసం బడ్జెట్‌ను కేటాయిస్తామన్నారు.ప్రజా సమస్యలు గుర్తించిన ప్రభుత్వం తెలుగదేశమన్నారు. ఇతర పార్టీల ప్రలోభాలకు లోనికావదన్నారు.అటు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని,ఇటు రాష్ట్ర వనరులను ఉపయోగించి స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారన్నారు. గత పది సంవత్సర కాలంలో రోడ్లు గురించి పట్టించుకోలేదు.టిడిపి హయాంలో రోడ్లు వేయడం జరుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అయినా ప్రధాన సమస్యలు పరిష్కారం కాలేదన్నారు విద్య,వైధ్య,డబ్బు పేదవాడిని పట్టిపీడుస్తున్నాయని,ప్రతీ పేదవాడి కుటుంబం నెలకు రూ.10వేలు ఆదాయం సమకూర్చేవిధంగా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.గత పదిసంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం 14లక్షలు ఇండ్లు అడ్రాస్ లేకుండా కట్టారన్నారు.కనిపించని ఇండ్లకు బిల్లులు ఇచ్చాపరని,సుమారుగా 5,6 వేల కోట్ల రూపాయులు పేదవారికి ఇచ్చే ఇండ్ల పేరిట స్వాహా చేసారన్నారు.దానికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.అటువంటి అవినీతిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఎటువంటి అక్రమాలకు,అవినీతికి చోటు లేకుండా పద్దతి ప్రకారం ఇండ్లు మంజూరుచేస్తున్నామన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగి భృతిని అందించేందుకు పాలసీని తయారుచేస్తున్నామన్నారు. నిరుద్యోగులకు ఏవిధంగా నిరుద్యోగభృతిని ఇవ్వాలి,ఏవిధంగా ఉపాధి కల్పించాలని తదితర అంశాలపై క్షుణంగా పరిశీలించి త్వరలో నిరుద్యోగ భృతిని అందిస్తామన్నారు .రైతులకు 24 వేల కోట్లు రుణమాఫి ఇవ్వాలని,14వేల కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. 8వేల కోట్లు నెలాఖరునాటికి అందిస్తామన్నారు.ప్రభుత్వం ఆర్థిక కష్టాల్లో ఉందని,అప్పుచేస్తే కాని జీతాలు,కార్యక్రమాలు చేయలని పరిస్థితి నెలకొందన్నారు.అర్థంచేసుకోవాలన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వంగలపూడి అనిత మాట్లాడుతూ 400కోట్ల రూపాయిలతో నియోజకవర్గంలో అభివద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన మంత్రి యనమలకు కృతజ్ఞతలు తెలియజేసారు.నక్కపల్లిలో డిగ్రీ కళాశాల లేక ఈప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని డిగ్రీ కళాశాల మంజూరుచెయాలని,30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చెయాలని,బిసి హాస్టల్ మంజూరుచెయాలని మంత్రిని కోరారు. ముందుగా సభ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించి, ఆయా శాఖల అధికారుల అభినందించారు. పలువురు చిన్నారులు చేసిన నృత్యా ప్రదర్శనలు అందరిన్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, వివిధ శాఖల చెందిన వారికి నిధులు మంజూరు పత్రాలను, సెల్‌పోన్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జెసి సృజన, ఆర్డివో కోరాడ సూర్యారావు, ప్రత్యేకాధికారి పుష్పమణి, ఎంపిడివో పిడుగు ఉమా మహేశ్వరరావు, తహశీల్దార్ రాణి అమ్మాజీ, ఈవోపిఆర్డీ పిఎస్‌కుమార్, ఎఇవో డివిడి ప్రసాద్, ఎంపిపిలు లావణ్య, వినోద్‌రాజు, జెడ్పీటిసి రాగిణి వెంకటరమణ, కొప్పిశెట్టి కొండబాబు, బొట్టా లక్ష్మి, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోటనగేష్ జిల్లా, మండల నాయకులు లాలం కాశీనాయుడు, కళ్ళేపల్లి బాబ్జీరాజు, వైఎస్ఎంపిపి వైబోయిన రమణ, కురందాసు నూకరాజు, గోసల చినతాతారావు, వెలగా శ్రీనివాసరావు, కొప్పిశెట్టి బుజ్జీ, దేవవరపు శివ, కోన అప్పలరాజు, గోసల శ్రీకాంత్, నాగేశ్వరావు, లోవరాజు, రాము, సత్తియ్య, సత్తిబాబు, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

50 లక్షలతో వల్లాయి రహదారి పనులు

5వ విడత జన్మభూమిలో ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



పాడేరు, మనం ప్రతినిది: ప్రభుత్వం గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పిలుపునిచ్చారు. మంగళవారం పాడేరు మండలం బడిమెల కోలనీ, జి.మాడుగుల మండలం కె.కోడాపల్లిలో 5వ విడత జన్మభూమి కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అందిస్తుందని, గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలను ఏర్పాటు చేసి బాసటగా నిలుస్తుందన్నారు. మన్యంలో పివిటిజిల కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ జన్మభూమి కార్యక్రమం ద్వారా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ గ్రామాలకు వస్తారని, మీ సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. రేషన్ కార్డులు లేనివారు, పింఛన్లు లేని వారు, మరుగుదొడ్ల బిల్లులు అందని వారు అదికారుల దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు గిరిజనాభివృద్దిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పాడేరు అసెంబ్లీ నియోజక వర్గానికి 10 వేల ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసారని స్పష్టం చేసారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ స్వగృహాలను ఈ జన్మ భూమి కార్యక్రమం ద్వారా మంజూరు చేయించుకోవాలని సూచించారు. అదే విధంగా బడిమెలకోలనీ నుండి వల్లాయి గ్రామానికి 50 లక్షల రూపాయలు వ్యయంతో రహదారి నిర్మాణం చేపట్టనున్నామని, త్వరలో పనలు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే ప్రకటించారు. ఫించన్లు పలువురు రావడం లేదని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని, రేషన్ కార్డు, ఆధార్ కార్డులో వయస్సు తక్కువగా ఉంటే వృద్దాప్యం పించన్లు ఏవిధంగా వస్తాయని ఆమె ప్రశ్నించారు. పంట భూములకు నీరందించడమే చంద్రబాబు లక్ష్యమని, భూసారాన్ని పెంచి అధిక దిగుబడి వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేసారు. పాడేరు సబ్ కలెక్టర్ డి.కె.బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరిలో అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వర్తన ముత్యాలమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు పోలుపర్తి నూకరత్నం, టిడిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజుతో పాటుగా వివిధ శాఖల అధికార్లు పాల్గొన్నారు. కాగా ప్రొహిబిషన్ ఆండ్ ఎక్సైజ్ శాఖ నుండి అధికార్లు హాజరు కాలేదు. కాగా జన్మభూమి కార్యక్రమంలో చిన్నారుల చేసిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి.

ఆవేశానికి మూల్యం..వ్యక్తి ప్రాణం

- మరొక వ్యక్తి జీవితం చిధ్రం
- రోడ్డుపాలైన కుటుంబాలు
- ఫకీరు కిత్తలిలో దారుణం



గుర్ల, మనం న్యూస్: ఒక వ్యక్తి తాగిన మైకంలో ఆవేశంతో చేసిన వీరంగం. అడ్డుపడ్డ మరొక వ్యక్తి ఆవేశంలో చేసిన తప్పిదం వెరసి ఒకరు మృతి చెందారు. మరొకరు నిందుతుడిగా మారి జైలపాలయ్యాడు. దీంతో ఇరువురి కుటుంబాలు వీధి పాలయ్యాయి. గుర్ల మండలంలోని ఫకీరు కిత్తలి గ్రామంలో గల ఎస్టీ కాలనీలో సోమవారం రాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించి బంధువులు, స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సబుకు రామారావు(40) మద్యానికి బానిసయ్యాడు. ప్రతీ రోజూ తాగొచ్చి భార్యతోను, ఇతర కుటుంబ సభ్యులతోనూ మద్యం మత్తులో జగడమాడడం అలవాటుగా చేసుకున్నాడు. వీధిలో కూడా తరచుగా వీరంగం సృష్టిస్తుంటాడు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి మద్యం మత్తులో ఉన్న రామారావు తన సోదరి నీలాద్రి గౌరి ఇంటి వద్ద చాలా సేపు గలాట సృష్టించాడు. భార్య పిల్లలతో పాటు సోదరి గౌరి కూడా తీవ్ర భయందోళనకు గురి చేశాడు. ఎవరైనా అడ్డుపడితే నరికేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో భయపడి స్థానికులు ఎవరూ అతడిని వారించడానికి ముందకు రాలేదు. అయితే తన సోదరి గౌరీను ఇల్లు ఖాళీ చేయాలంటూ రామారావు బెదిరింపులకు పాల్పడ్డాడు. గునపంతో తలుపులు బద్దలు కొట్టడం వంటి దుశ్చేష్టలకు పాల్పడ్డాడు. దీంతో బాధితురాలి గౌరి, ఆమె తల్లి తన తమ్ముడు తనను చంపేస్తానని బెదిరిస్తున్నాడు రక్షించాలంటూ కేకలు వేసింది. చిన తండ్రి కొడుకు వరసకు సోదరుడైన సబుకు శ్రీను సాయం కోరింది. పరిస్థితి శృతిమించడం గమనించిన సబుకు శ్రీను అక్కడికి వెళ్లి రామారావును వారించాడు. అయితే రామారావు తన చిన్నాన్న కొడుకైన శ్రీనుపైన తాగిన మైకంలో దాడి చేసి కొట్టాడు. దీంతో తీవ్ర ఆవేశానికి గురైన శ్రీను రామారావును ఒక్కసారిగా గట్టిగా నెట్టడంతో అతడు కింద సిమ్మెంట్ రోడ్ పై పడడంతో తలకు తీవ్ర గాయమైంది. దీంతో స్పృహతప్పిపోయిన రామారావును హుటాహుటీన చీపురుపల్లి ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్యం అందించినా చికిత్స పొందుతూ రామారావు మృతి చెందాడు. దీంతో మృత దేహాన్ని రాత్రికి రాత్రే బంధువులు ఫకీరు కిత్తలి తరలించారు. అయితే ఈ ఘటనకు సంబంధించిన సమాచారం తెలియగానే గుర్ల ఎస్సై గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులకు చెప్పడంతో సోమవారం విజయనగరం డిఎస్‌పీ ఎవి రమణ, సీఐ లక్ష్మణరావు, నెల్లిమర్ల ఎస్సై ఉపేంద్ర తదితరులు గ్రామానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి, రామారావు మరణానికి కారణమైన నిందుతుడు శ్రీనుని అదుపులోకి తీసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చీపురుపల్లి ఆసుపత్రికి తరలించారు. కే సు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. కాగా మృతుడు రామారావుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.



అదే తీరు...!

-జన్మభూమిలో తొలి రోజు గందరగోళం

-అధికారులకు ప్రజల నుంచి చేదు అనుభవాలు

- మరొకసారి కొత్త వినతులు



పాచిపెంట, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం మండలంలో ప్రారంభమైంది. అయితే ఇప్పటికి జరిగిన నాలుగు విడతల కార్యక్రమాల మాదిరి ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో కూడా మునుపటి తీరే కనిపించింది. గడచిన నాలుగు విడతల్లో రేషన్‌కార్డులు, ఇళ్లు, ఫించన్లు కోసం చేసుకున్న వినతులకు పరిష్కారం చేయకపోవడంపై ఐదో విడత జన్మభూమిలో ప్రజలు అధికారులను నిలదీసిన పరిస్థితి కనిపించింది. మండలంలోనీ పీకోనవలస, కర్రి వలస గ్రామాల్లో జన్మభూమి ప్రారంభ సమయంలోనే కొంత రభస వాతావరణం చోటుచేసుకుంది. మండల ప్రత్యేకాధికారి లక్ష్మినారాయణ పర్యవేక్షణలో ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, తహాసిల్దార్ ఎంవికెఎస్ రవి రెండు బృంధాలుగ వేర్వేరు పంచాయితీల్లో తొలి రోజు జన్మభూమి సభలను నిర్వహించారు. ఇప్పటికి పలు ధపాలుగా రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేశామని వాటి సంగతి తేల్చాలంటే పీ కోనవలసలో ప్రజలు అధికారులను నిలదీశారు. పేద, బలహీన వర్గాల కోసం ప్రభుత్వం ఇస్తున్న పథకాలను, ఫలాలలను జన్మభూమి కమిటీల పేరిట నాయకులు పక్షపాత దోరణితో వ్యవహరిస్తూ దోపిడి చేస్తున్నారంటూ కర్రి వలసలో కొంతమంది యువకులు అధికారులపై కన్నెర్ర చేశారు. కనీసం సరుకు ఇవ్వకపోయినా గుర్తింపు కోసమైనా రేషన్ కార్డులు మంజూరు చేసినా సంతృప్తి చెందేవారమన్నారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి లక్ష్మినారాయణ మాట్లాడుతూ అంశాల వారీగా ఆయా శాఖల అధికారులకు వినతులు అందచేయాలని ప్రజలకు సూచించారు. ఫించన్లు, రేషన్ కార్డులను అర్హత ప్రమాణాల ప్రకారం ఆన్‌లైన్ చేయడం జరుగుతుందన్నారు. పక్కా ఇళ్లకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ ధరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ఈ సందర్భగా రైతుల రుణ మాఫీ పత్రాలను సాలూరు ఎఎంసీ ఛైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. పీ కోనవలసలో 12 మంది రైతులకు రూ. 3లక్షల 41వేలు, కర్రివలసలో 109 మంది రైతులకు రూ.2.27 కోట్లు మేరకు రుణమాఫీ చేసినట్టు అధికారులు తెలిపారు. జాబ్ కార్డులు పంపిణీ చేశారు. వైద్యాధికారి పీ వెంకటలక్ష్మి ఆద్వర్యంలో వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లచ్చుమ్మ, పారమ్మ, సరోజిని లు అధ్యక్షతన జరిగిన ఈ జన్మభూమి గ్రామ సభల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమితోనే ప్రజా సమస్యల పరిష్కారం

అనకాపల్లి, మనం న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు సత్వరం పరిష్కారమౌతాయని ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 1,2,3, 4, 5 33, 34 వార్డులలో జరిగిన జన్మభూమి సభలో ఆయన ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణతో కలసి పాల్గొన్నారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేయించారు. అనంతరం అయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులను ప్రజల ముగింటకు తీసుకువచ్చి సమస్యలు సత్వరం పరిష్కరించడానికే జన్మభూమి సభలని అన్నారు. ఇంతవరకూ నిర్వహించిన సభలలో కొన్ని వేల సమస్యలు పరిష్కరించబడ్డాయని అన్నారు. ప్రజలు నేరుగా ప్రజాప్రతినిధులను, అధికారులకు తమ సమస్యలను చెప్పుకునే వెసులుబాటు ఈ కార్యక్రమం ద్వారా కలుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేదల అభ్యుతన్నతి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్దులకు, వితంతువులకు వెయ్యి రూపాయలు, దివ్యాంగులకు 1500 రూపాయలు పింఛన్ అందచేస్తున్న ఘనత చంద్రబాబుదేనని అన్నారు. నియోజకవర్గంలో 35 వేల పైచిలుకు పింఛన్లు అందిస్తున్నామని అన్నారు. పట్టణంలో ఇంతవరకూ 5,825 మంజూరు చేసామని అన్నారు. కొత్త పింఛన్లు ఉగాదికి అందచేస్తామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ పింఛన్లు అందచేస్తున్నామని అన్నారు. ఇంకా అర్హులైన పేదలెవరైనా జన్మభూమిలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే అర్హులైన వారిందరికీ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, డాక్టర్ కెవీ సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి, జోనల్ కమిషనర్ షేక్ సుబానీ , అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే పంచకర్ల

అచ్యుతాపురం, మనం న్యూస్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని వెదురువాడ, మాటూరు, చోడపల్లిలో గ్రామసభలు జరిగాయి. మాటూరులో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు ఈ ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ంతా అండగా ఉండి పని చేయాలని కోరారు. ముఖ్యంగా కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. తద్వారా పార్టీ మరింత బలోపేతమవుతుందని, పార్టీ కేడర్‌తో పాటు అధికారులు కూడా తమ వంతు సహాయ సహకారాలను అందచేయాలని కోరారు. నోడల్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామస్తులు తమ సమస్యలను అర్జీల ద్వారా తెలియచేయాలని, జన్మభూమిలో అందిన ప్రతి సమస్య పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెరుకూరి శ్రీనివాసరాజు, వైస్ ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, తహశీల్దార్ శంకరరావు, ఎంపీడీవో పి.బలరాముడు, హౌసింగ్ ఏఈ ప్రసాదరావు, మండల ఇంజనీర్ సోమశేఖరరావు, చోడపల్లి ఎంపీటీసీ దర్మిరెడ్డి సన్యాసినాయుడు, కట్టుమూరి వెంకటరమణ, మాజీ ఎంపీపీ వడిసెల శ్రీనివాసరావు, కర్రి అప్పారావు, శ్రీనివాసరావు, కెకె నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి.....



(ఇచ్చాపురం మనం ప్రతినిధి) ఇఛ్ఛాపురం బీ4 వ తేదీన జరగ బోవు ముఖ్యమంత్రి కార్యక్రమానికి ఏర్పాట్లు ఈ విధంగా జరుగుతున్నాయో అని మంత్రి అచ్చేం నాయుడు పరిశీలించారు.సంత ప్తి వ్యక్తం చేస్తూ మరికొన్ని సూచనలు ఇచ్చారు. ఈ విధంగా రోజుకో అధికారి చొప్పున వచ్చి పరిశీలిస్తూ తిష్టవేస్తున్నారు.

ప్రారంభమైన 5 వ విడత జన్మభూమి



(ఇఛ్ఛాపురం మనం ప్రతినిధి) ఇఛ్ఛాపురం బీ పలు పంచాయితీల్లో మంగళవారం 5 వ విడత జన్మభూమి కార్యక్రమాలు ప్రారంభమైనాయి.డొంకూరు కార్యక్రమం లో ఎం ఎల్ ఏ అశోక్ గారు,తహసీల్దార్ ,జడ్ పీ టీ సీ అంబటి లింగరాజ్ తదితరులు పాల్గొనగా ,కేసుపురం లో మున్సిపల్ కమిషనర్ పీ.రవి బాబు,చైర్ పర్సన్ పీ.రాజలక్ష్మీ ,నర్తు నరేంద్ర ,కాళ్ళ ధర్మారావు,తదితరులు పాల్గోన్నారు.మరియు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు 4 బ ందాలుగా విడిపోయి,కొలిగాం బిర్లంగి,హరిపురం,మండపల్లి తదితర పంచాయితీల్లో కి వెళ్లి మరుగుదొడ్ల నిర్మాణ పరిస్థితులు ఎలా ఉన్నాయో పరిశీలించి వాటి వినియోగం పై ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమం లో రామక ష?,గణపతి వెంకటపతి ,తదితర ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

జన్మభూమిలో రచ్చ...రచ్చ...

ప్రభుత్వ పథకాలు మంజూరులో జాప్యం

మనంన్యూస్,ఎల్ఎన్‌పేట : మండలంలోని కరకవలస,పెద్దకొల్లివలస పంచాయితీ గ్రామాల్లో మంగళవారం ప్రారంభమైన జన్మభూమిమావూరు 5వ విడత కార్యక్రమం రచ్చ రచ్చగా జరిగింది. జన్మభూమి కమిటీ సభ్యులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించి అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించడం లేదని కవిటి,కరకవలస గ్రామానికి చెందిన జి.యోగి,లాస లక్ష్మణరావు,సాయిపిల్లి కుమారి, కె.లక్ష్మి తధితరులు ప్రజాప్రతినిధులను,అధికారులను నిలదీశారు. ఇటీవల నిర్మించిన ఇంకుడు గుంతలకు బిల్లులు మంజూరు చేయకుండా ి మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులు,ప్రజాప్రతినిధులు చెప్పడం విడ్డూరంగా ఉందని వారు వాపోయారు. అర్హులైన వారికి పించన్లు,ఇళ్లు,రేషన్ కార్డులు అందించుటలో పూర్తిగా విఫలమయ్యారని గ్రామసభలో నిలదీశారు. దీంతో వ్యవహారాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిన జడ్పిటిసి ప్రతినిధి వెలమల గోవిందరావు మాట్లాడుతూ అర్హులందరికీ రుణాలు మంజూరయ్యేలా చర్యలు చేపడతామన్నారు. వారి సమస్యలన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తానని చెప్పడంతో స్థానికులు శాంతించారు. అలాగే మండల టిడిపి అధ్యక్షులు శివ్వాల కిషోర్‌బాబు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద,మధ్య తరగతి కుటుంభాలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. చంద్రన్న భీమా,పించన్ తధతర పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడిందన్నారు. ఈ కార్యక్రమములో మండల ప్రత్యేకాధికారి రాజారావు,ఎంపీడీవో సిహెచ్ మోహన్‌ప్రసాద్,తహశీల్దార్ వెంకటరావు,ఏపీవో సత్యంనాయుడు సర్పంచ్‌లు జన్మి భారతి,గుండపు హైమావతి, వ్యవసాయాధికారి బి.పద్మనాభం,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనూరాధ,ఏపీఎం ధనలక్ష్మి పలుశాఖ అధికారులు పాల్గొన్నారు.



జన్మభూమి గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న మహిళలు

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

మనంన్యూస్,హిరమండలం : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమిమావూరు కార్యక్రమాలు చేపడుతుందని మండల ప్రత్యేకాధికారి లక్ష్మణరావు అన్నారు. మంగళవారం కొండరాగోలు ,మహలక్ష్మీపురం పంచాయితీ గ్రామాల్లో సర్పంచ్‌లు పామోటి జోగారావు,సొండి గుణవతి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండరాగోలు గ్రామంలో మండల ప్రత్యేయా ధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్క కుటుంభానికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు, వాటి నిర్మాణాలపై,వివిధ ప్రభుత్వ పథకాల తీరుపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఎంపీడీవో వి.రామస్వామి మాట్లాడుతూ కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు,పించన్లు,ఇళ్లు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాన్నారు. మరుగుదొడ్లు నిర్మించని వారికి పించన్లు, రేషన్‌కార్డులు తొలగిస్తామన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమాలు నిర్వహించి, చంద్రన్న కానుకలను పంపిణీచేశారు ఈ కార్యక్రమములో జడ్‌పిటిసి ప్రతినిధి లోలుగు



లక్ష్మణరావు,తహశీల్దార్ కాళీప్రసాదరావు, ఎంపీటీసి పైల క్రిష్ణవేణి,ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, ఏపీఎం సూరమ్మ, వ్యవసాయాధికారి గాయత్రి,ఎంపీటీసి అల్లు క్రిష్ణారావు, ప్రజాప్రతినిధులు, మండలశాఖ అధికారులు పాల్గొన్నారు.

అడవివరం జెడ్పి ప్రధాన ఉపాధ్యాయుడి దురుసు ప్రవర్తన

బుద్ధి చెప్పిన విద్యార్థులు తల్లిదండ్రులు

సింహాచలం మనం: 72వ వార్డులో గల అడవివరం జిల్లా పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు ప్రభాకరరావు 8వ తరగతి చదువుతున్న విద్యా ర్థినిలతో దురుసుగా మాట్లాడడంతో విద్యార్థినీ తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయునికి దేహశుద్ధి చేసినట్లు తెలియవచ్చింది. పూర్తి కథనంలోకి వెళ్ళగా శనివారం మధ్యహాన్నం ఇంటర్వెల్ సమయంలో నలుగురు విద్యార్థినులు యూరినల్‌కి వె ళ్ళి వస్తుండగా కొంత సమయం లేటు కావడంతో పిల్లలపై కోప్పడుతూ అసభ్య కరమైన మాటలు ఉపయోగించారు. ఎక్కడికి వెళ్ళావు, ఎవడితో వెళ్ళావు అని మాట్లాడంతో పిల్లలు బాధపడుతూ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఆదివారం, సోమవారం స్కూలు శెలవు కావడంతో మంగళవారం 10గం॥ల ప్రాంతంలో విద్యార్థినీ తల్లిదండ్రులు స్కూలుకి వచ్చి ప్రధానోపాధ్యాయుని వివరణ అడుగగా వారితో సరైన సమాధానం చెప్పలేదు. దానికి తోడు దురుసుగా మాట్లాడడం చూసి విద్యార్థిని తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుని కొట్టినట్లు సమా చారం. వెంటనే 100కి కాల్ వెళ్ళడంతో గోపాలపట్నం సి.ఐ వైకుంఠరావు ఘటనా స్థలానికి వచ్చి ఉపాధ్యాయులందరితో మాట్లాడి వివరాలు తెలుసుకు న్నారు. ప్రధానోపాధ్యాయులు దురుసుగా ప్రవర్తిస్తారుగాని అసభ్యంగా మాట్లాడు వ్యక్తి కాదని ఉపాధ్యాయులు తెలియజేసారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ను వి.వరహా నరసింహం వివరణ కోరగా గతంలో కూడా విద్యార్థినీలు కొంత మంది నాకు కంప్లయింట్ ఇవ్వడం జిరిగింది. ఆ విషయంపై ఆయనకు చాలాసార్లు హెచ్చరించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు గతంలో కూడా విద్యార్థినిలపై పలుమార్లు అసభ్యకరంగా మాట్లాడారని విద్యార్థినులు తెలియజేసారు. విషయం తెలుసుకున్న స్కూలు కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఎన్.దమయంతి, కమిటీ మెంబరు వి.రత్న ఘటనా స్థలానికి వచ్చి విషయం తెలుసుకుని పిల్లలను ఏమి జరిగిందని వివరణకోరారు. ఈ విషయంపై డిఈవోగారిని వివరణ కోరగా డిప్యూటి డిఈవో వి.వి.వి. రమణ విచారణ పంపించినట్లు తెలియపరిచారు. విచారణ అనంతరం మంత్రివర్యులకు విషయం తెలియపరిచి కఠిన చర్యలు తీసుకుంటామని తెలి యపరిచారు.

ప్రత్యేకాధికారి సాయి రామ్

(జలుమూరు మనం ప్రతినిధి) ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికే మంజూరు చేయడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా విద్యాధికారి ఎం. సాయి రామ్ అన్నారు. ఎంపీడీవో పడాల వాసుదేవరావు ఆధ్వర్యంలో మంగళవారం జోనాంకి, చల్లవానిపేట పంచాయతీలలో ''జన్మభూమి -మీఊరు'' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హతగల వారికే అందజేయడం జరుగుతుందని, అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను సభ దష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ సమస్యల పరిష్కార మార్గం చూపించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచగ్రామాలుగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాశీల్దార్ ప్రవల్లిక ప్రియ ఆధ్వర్యంలో లింగాల వలస, రాణ పంచాయతీలలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వెలమ చంద్రభూషణరావు, మండల జన్మభూమి కమిటీ అధ్యక్షుడు బగ్గు గోవిందరావు, సర్పంచులు పంచిరెడ్డి లలిత కుమారి, దుంగ రమణమ్మ, సర్పంచ్ ప్రతినిధులు తర్ర పార్థివ రావు, కూన వీరనాయుడు, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిరసనలతో ప్రాంభమైన జన్మభూమి

మొదటి పేజీ తరువాయి : అసహనం వ్యక్తం చేశారు. స్థానికులు సమస్యలు ప్రస్తావిస్తే ఆయన ఏ మాత్రం వినకుండా ఇది సంక్షేమ సభ అని, సమస్యల ప్రస్తావిస్తే వినేదే లేదని స్పష్టం చేసి కార్యక్రమానికి వచ్చిన వారిని అయోమయంలో పడేశారు. గతంలో మంత్రిగా కూడా పనిచేసిన బండారు ఈ విధంగా ప్రవర్తించడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ చోడవరం మండలం అడ్డూరులో జరిగిన జన్మభూమి సభలో పాల్గొన్నారు. పలు సమస్యలను అక్కడి ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పాయకరావుపేట నియోజక వర్గం నక్కపల్లిలో జరిగిన జన్మభూమి సభలో రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడు పాల్గొన్నారు. తొలుత అర్హులైన వారికి పెన్షన్లు, డ్వాక్రా సంఘాలకు రుణాలు, రైతులకు ట్రాక్టర్లు, మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతమైన పాడేరు, అరకు నియోజకవర్గాల్లో జరిగిన జన్మభూమి సభలు గిరిజనులు పెద్ద ఎత్తున సమస్యలను ప్రస్తావించారు. ఎన్ని పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన తమ సమస్యలు పరిష్కారం కాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.

అప్పన్న హుండి ఆదాయం లెక్కింపు



సింహాచలం మనం: శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారి హుండి ఆదాయం మంగళవారం లెక్కించారు. 13 రోజులకు గాను 57 లక్షల 85 వేల 753ల రూపాయలు నగదు రూపంలో రాగా, బంగారం 24.180 గ్రాములు, సిల్వర్ 3.480 కేజీలు వచ్చినట్లు దేవస్థానం ఈవో కోడూరి రామచంద్రమోహన్‌గారు తెలియజేసారు.

సింహాచలంలో చందన దీక్ష అంబళం పూజా

సింహాచలం మనం: సింహాచలం చందన దీక్ష అంబళం పూజా ఘనంగా జరిగింది. సింహాచలం పరిసర ప్రాంతంలో శ్రీమన్నారా రాయణ కీర్తనలతో మారు మ్రోగాయి. స్వామివారికి ప్రత్యేక అలంక రణలో ఉత్సవ మూర్తులకు లక్ష్మి అష్టోత్తరములు పూజా కార్యక్ర మములో శ్రీ చందన పెరుమాళ పీఠం గురుస్వామి సానబోయిన రాజు స్వామి, సింహాద్రి పీఠం గరుస్వామి కసిరెడ్డి సురేంద్రస్వామి ఎన్ని భాస్కరరావు స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజా నిర్వహణ అంతా ఎన్ని భాస్కరరావుస్వామి, దాసరి పండు, దాసరి నాగేశ్వరరావు, దాసరి శ్రీను తదితరులు నిర్వహించారు.

ఆర్థిక ప్రయోజనాలే ఇంటక్ ప్రధాన లక్ష్యం

గాజువాక, మనం న్యూస్: ఉక్కు ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలే ఇంటక్ ప్రధాన లక్ష్యమని గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ స్టోర్స్ జంక్షన్ వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ స్టీల్‌ప్లాంట్ లేని విధంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించామన్నారు. సంస్థ ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కార్మికుల ఆర్థిక ప్రయోజ నాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేసిన ఘనత ఇంటక్‌దేనని అన్నారు. ప్రస్తుతం స్టీల్ మార్కెట్ డిమాండ్ ఉందని, అందుకు అనుగుణంగా ఉక్కు ఉద్యోగులు మరింత కష్టించి ఉత్పత్తి పెంచాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గంధం వెంకటరావు, నాయకులు బిమురళీరాజు, నీరుకొండ రామ చంద్రరావు, డి.సంపూరం, బిఎంకె.నాయక్, సుదర్శనం, కొమ్ము ప్రసాద్, గంగవరం గోపి, మరిస రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఛాంపియన్ 'మిమ్స్'



నెల్లిమర్ల, మనం న్యూస్: ఇటీవల గుడివాడ డాక్టర్ గురు రాజా హోమియోపతి ప్రభుత్వ వైద్య కళాశాలలో జరిగిన అంతర్ రాష్ట్ర వైద్య కళాశాలల క్రీడా పోటీల్లో నెల్లిమర్ల మహారాజా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్(మిమ్స్) వైద్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపించి ఒరవరాల్ ఛాంపియన్ గా నిలిచారని మిమ్స్ ఛైర్మన్ డాక్టర్ అల్లూరి మూర్తి రాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మిమ్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా డైరక్టర్ ప్రవీణ్ వర్మ మాట్లాడుతూ వృత్తి విద్యలో రాణిస్తున్న తమ విద్యార్థుల్లో క్రీడల్లోనూ రాణిస్తూ మిమ్స్‌కు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 వైద్య కళాశాలల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనగా అందులో తమ విద్యార్థులో ఉత్తమ ప్రతిభను కనబరచి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారన్నారు. మహిళ విభాగంలో వాలీబాల్, త్రోబాల్‌లో ప్రధమ స్థానంలోనూ, బ్యాడ్మింటన్‌లో ద్వితీయ స్థానంలో నూ నిలిచారన్నారు. అలాగే పురుషుల విభాగంలో క్రికెట్‌లో ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. అథ్లెటిక్‌లో ప్రియాంక లాంగ్ జంప్ 100 మీటర్లు, 200 మీటర్లులో ప్రధమ స్థానం సాధించగా, డిస్కస్ త్రో, షాట్ పుట్‌లో ద్వితీయ స్థానం సాధించారని, 100, 200 మీటర్ల లాంగ్ జంప్‌లో రవితేజ ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. అదేవిధంగా మిమ్స్ ఫిజియోథెరపీ కళాశాల విద్యార్థులు మహిళలు, పురుషుల విభాగంలో టేబుల్ టెన్నిస్‌లో ద్వితీయ స్థానం సాధించారని, షాట్‌పుట్‌లో సాహిత్య ప్రధమ స్థానంలోను, 4/100 మీటర్ల రిలే పరుగులో తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో సుధీర్ బాబు, మేనేజింగ్ ట్రస్టు అల్లూరి సత్యనారాయణ, దిలీప్ వర్మ, డీన్ టివివి నారాయణ రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణకుమార్, సూపరింటెండెంట్ రఘురాం, హోమియో విభాగం డైరక్టర్ డాక్టర్ నరసింహారావు, హోమియో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదర్, ఫిజియో థెరపీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

సంతలో వెలసిన మావోల బ్యానర్

పిఎల్‌జిఎ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపు

పాడేరు, మనం ప్రతినిధి: ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు వారపు సంతలో మావోయిస్టుల బ్యానర్ కలకలం రేపింది. మంగళవారం వారపు సంత కావడంతో ఆందరూ బ్యానర్‌ను ఆశక్తిగా తిలకించారు. కాగా ఈ బ్యానర్లో సారాంశం ఈవిధంగా ఉంది. పిఎల్‌జిఎ 17వ ఆవిర్భావ వార్షికోత్సవాలను గ్రామ గ్రామాన జరుపుకుందాం. ప్రజా సైన్యం లేకుండా ప్రజలకు ఏమీ ఉండదు. యువతలారా ప్రజావిముక్తి గెరిల్లా సైన్యంలో చేరండి, ప్రజావిముక్తి కోసం పోరాడండి, గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం.. శత్రువు సాయుద బలగాలను నిర్మూలిద్దాం.. ప్రజా యుద్ధంలో అమరులైన పిఎల్‌జిఎ యోదులు యోదురాళ్లకు జోహార్లు అర్పిద్దాం.. ప్రజా గెరిల్లా సైన్యం జిందాబాద్, సిపిఐ మావోయిస్టు జిందాబాద్, నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి.

ప్రతీ ఒక్క ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

మనంన్యూస్,హిరమండలం : ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సర్పంచ్ అంధవరపు సూర్యకుమారి అన్నారు.మంగళవారం హిరమండలం పంచాయితీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామస్థులు మాట్లాడుతూ పంచాయితీలో ఎక్కువగా దోమల బెడద ఉందని, దోమలను నివాణచేపట్టేందుకు దోమలమందును పిచికారి చేయాలని గ్రామసభ దృష్టికి తెచ్చారు. అలాగే హిరమండలంలో తాగునీటి సమస్య ఉందని,వాటి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. అలాగే ట్యాంకర్లను ఏర్పాటు చేయాలన్నారు. రెండేళ్ల క్రితం ఉపాదిహామీ కింద మామిడి మొక్కలు పంపిణీ చేశారని, నేటి వరకు ఆ మొక్కలను సంవరక్షణకు ఇంత వరకు డబ్బులు రాలేదని వేతనదారులు తెలిపారు. అలాగే పంచాయితీ ఈవో సత్యం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకొని, పారిశుధ్యంకు అందరూ సహకరించాలని, మరుగుదొడ్లు నిర్మాణాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ అందవరపు అబ్బాయి,ఎంపిటిసి అమ్మన్నయ్య వినియోగదారుల సంఘ సభ్యులు ఎ.వి.సురేష్,ఎంపిటిసి ప్రతినిధి మీసాల రామక్రిష్ణ పలు సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమిని ప్రారంభించిన మంత్రి సుజయ్

విజయనగరం ప్రతినిధి, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ఏడాది ముందు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం విజయనగరం మున్సిపల్ పరిదిలోని ధర్మపురిలో మంగళవారం రాష్ట్ర భూగర్భ గనుల శాఖా మంత్రి ఆర్‌వీ సుజయ్ కృష్ణ రంగారావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలుకే ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థికంగా ఎంతో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ అందరూ ఊహించిన దానికన్నా అధికంగా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ రాష్ట్రాన్ని ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. జిల్లాలో ఈ జన్మభూమి కార్యక్రమంలో పెద్ద ఎత్తున లబ్ధిదారులకు యూనిట్లు అందించేందుకు యూనిట్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 11న ప్రభుత్వ పథకాలను పంపిణీ చేసేందుకు రుణ మేళాను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.ఎంఎల్ఎ మీసాల గీత మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఈ కార్య క్రమంలో ఎంఎల్‌సీ గాదె శ్రీనివాసులు నాయుడు, మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, కమీషనర్ రవీంధ్ర, జెసీ-2 నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికే జన్మభూమి-మాఊరు

ఎమ్మెల్యే కలమట

మనంన్యూస్,హిరమండలం/మెళియాపుట్టి : ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పధకాలు అర్హులకు అందించి ప్రజల వద్ద ఉన్న సమస్యల్ని పరిష్కారించేందుకే జన్మభూమిమావూరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. మంగళవారం మెళియాపుట్టి మండలం సంతలక్ష్మీపురం,కరజాడ పంచాయితీ గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమిమావూరు కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక బడ్జెట్ లోటు ఉన్నప్పటికీ చంద్రబాబునాయుడు ప్రభుత్వం సంక్షేమ పధకాలు అందించుటలో ముందంజలో ఉందన్నారు. అలాగే ప్రతీ గ్రామంలో శతశాతం మరుగుదొడ్లు నిర్మించేందుకు అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకల్లా ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి కన్పించాలన్నారు. కరజాడలో విధ్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది సలాన మోహనరావు,మండల టిడిపి కన్వీనర్ ఎ.రాజశేఖ్‌రరెడ్డి, మండల ప్రత్యేకాధికారి సీతారామయ్య,ఎంపిడీవో చిరంజీవి,తహశీల్దార్ చలమయ్య,ఎంపిటీసీ బి.ఉషారాణి పలు ప్రతినిధులు,మండలశాఖ అధికారులు పాల్గొన్నారు.

కవిరిపల్లిలో జన్మభూమి

మక్కువ, మనం న్యూస్: మండలంలోని కవిరిపల్లిలో మంగళవారం గ్రామ సర్పంచ్ జన్ని ఆదిలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జి రామారావు ఆద్వర్యంలో అధికారుల బృంధం పాల్గొంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెండు టీంలు జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని తెలిపారు. కవిరి పల్లి జన్మభూమిలో 51 అర్జీలు అందినట్టు ఆయన తెలిపారు. అందులో ఇళ్లు కోసం 9, ఫించను కోసం 6, రేషన్ కార్డుల కోసం 32 ధరఖాస్తులు, ఢీపట్టా పాసు పుస్తకాల కోసం రెండు అర్జీలు ఉన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో క్రీడల పోటీలు నిర్వహి ంచారు. ముగ్గుల పోటీలు నిర్వహించి సామూహిక సీమంతాలు నిర్వహించారు. మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ పెంట తిరుపతిరావు, ఎంపీటీసీ, మండల టీడీపీ అధ్యక్షుడు, వైసీపీ నాయకుడు మామిడి ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయాల సౌత్‌జోన్ క్రికెట్ పోటీలు

డాబాగార్డెన్స్, మనం న్యూస్: సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలను ఆంధ్రవిశ్వవిద్యాలయం ఈ నెల 3నుంచి నిర్వహించనుందని ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు తెలిపారు. ఏయూలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ, పాండిచ్చేరి రాష్ట్రాలనుంచి 98 విశ్వవిద్యాలయాల క్రీడా జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయన్నారు. 3న ఉదయం దాకమర్రిలోని రఘు ఇం జినీరింగ్ కళాశాలలో మంత్రి గంటా శ్రీనివాసరావు క్రికెట్ పోటీలను ప్రారంభిస్తారని చెప్పారు. ఈ నెల 12వరకు విశాఖ, విజయనగరం జిల్లాల్లోని క్రికెట్ క్రీడా మైదా నాల్లో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఉమా మహే శ్వరరా వు, ఏయూ క్రీడా విభాగాధిపతి ఆచార్య విజయ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
1) 64 2) 87 3) 96 4) 101
2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం లోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
1) 120 2) 210
3) 246 4) 301
3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
3) 1, 2 4) పైవేవీ కావు
4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
3) ప్రధానమంత్రి
4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి
5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
1) సభ్యుల్లో 1/4 వంతు
2) సభ్యుల్లో 1/2
3) మొత్తం సభ్యులు
4) సభ్యుల్లో 10 వంతు
6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
1) రూ.75 లక్షల వరకు
2) రూ.1 కోటి వరకు
3) రూ.3 వరకు
4) రూ.5 కోట్ల వరకు
9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
3) ఐపీసీ కోడ్ 4) హెచ్ఎస్ఎన్ కోడ్
10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్
11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
4) పైవన్నీ
12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
1) రిటర్న్ దాఖలు చేయడం
2) ఇన్‌వాయిస్ రూపొందించడం
3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
4) పైవేవీకావు
13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
4) పైవేవీకావు
14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
1) 2 2) 3 3) 4 4) 5
15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
1) 1 శాతం 2) 2 శాతం
3) 3 శాతం 4) 4 శాతం
16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
3) ఎలక్ట్రిసిటీ 4) పైవన్నీ
17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
3) మూడేళ్లు 4) రెండేళ్లు
18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
1) 2014 - 15 2) 2015-16
3) 2016-17 4) 2017-18
19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
1) 12 శాతం 2) 13 శాతం
3) 14 శాతం 4) 15 శాతం
20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) ఫరీదాబాద్ 2) న్యూఢిల్లీ
3) గుర్గావ్ 4) ఆగ్రా
21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
1) ధరల నియంత్రణ
2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ
22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
3) జీఎస్టీ కౌన్సిల్
4) జీఎస్పీ (GST Suvidha Provider)
23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
1) 10404 2) 14404
3) 14440 4) 10444
24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్
25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
3) ఆగ్రా 4) న్యూఢిల్లీ
26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
1) 126 2) 266
3) 366 (12A) 4) 441 (2B)
27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
1) సెజ్ వ్యవహారాలు
2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
3) 1, 2 4) పైవేవీకావు
28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్ఎస్ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ
29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
1) 10 శాతం 2) 90 శాతం
3) 80 శాతం 4) 20 శాతం
30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
1) 20 శాతం 2) 30 శాతం
3) 40 శాతం 4) 50 శాతం
31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
3) ప్రాధాన్యతా డీలర్
4) హెచ్ఎస్ఎన్ డీలర్
32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
1) బీఐఎన్ 2) యూఐఎన్
3) యూడీఐ 4) టీపీపీ
33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాట్?
1) 3 శాతం 2) 17 శాతం
3) 18 శాతం 4) 0.25 శాతం
34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
2) వినియోగదారుల సంక్షేమ నిధి
3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 2;
5) 2; 6) 1; 7) 2; 8) 1;
9) 4; 10) 4; 11) 1; 12) 3;
13) 2; 14) 3; 15) 3; 16) 4;
17) 1; 18) 2; 19) 3; 20) 1;
21) 4; 22) 1; 23) 2; 24) 3;
25) 1; 26) 3; 27) 3; 28) 1;
29) 2; 30) 4; 31) 2; 32) 2;
33) 4; 34) 2.

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
1) 2001-10 2) 2011-20
3) 2021-30 4) 1991 - 2000
2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
1) ఏప్రిల్ 22 2) మే 22
3) జూన్ 20 4) డిసెంబర్ 21
3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
1) యునెస్కో 2) యూఎన్ఈపీ
3) 1, 2 4) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
1) పశ్చిమ కనుమలు
2) ఈశాన్య హిమాలయాలు
3) తూర్పు కనుమలు
4) అండమాన్ నికోబార్ దీవులు
5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
1) మెక్సికో 2) నైరోబీ
3) లండన్ 4) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయో డైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
1) శ్రీలంక 2) వెనెజువెలా
3) కొలంబియా 4) ఇండోనేసియా
7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
1) 46 2) 48
3) 50 4) 52
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 1993 2) 1994
3) 1995 4) 1996
9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
1) చెన్నై 2) బెంగళూరు
3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (UNEP) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూఢిల్లీ
3) వాషింగ్టన్ 4) నైరోబీ
11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
1) గిర్ అడవులు
2) వేనాడ్ అభయారణ్యం
3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ
12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
1) ఎకోటైప్ 2) ఎకోటోన్
3) సినటైప్ 4) ఇకార్డ్
13. ఆవరణ వ్యవస్థ (**Eco system**) అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లెమెంట్స్
14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
1) క్లెమెంట్స్ 2) క్రెబ్స్
3) హెకెల్ 4) ఓడం
15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
1) జనాభా 2) జీవ మండలం
3) జీవ సమాజం 4) జీవగోళం
16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
1) ఆకురాల్చే అడవి
2) వర్షాధార అడవి
3) గడ్డి నేల
4) టండ్రా
17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2; 2) 2; 3) 2; 4) 1;
5) 4; 6) 1; 7) 3; 8) 1;
9) 1; 10) 4; 11) 1; 12) 2;
13) 1; 14) 1; 15) 3; 16) 4;
17) 1.

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these

2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal

3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai

4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat

5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan

6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines

7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer

8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur

9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జనరల్ అవేర్‌నెస్

10. Liliane Bettencourt, the world's wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane

12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha

13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France

14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador

15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these

16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada

17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these

18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice

Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice

The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఇంగ్లీష్

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

Ex: People speak English all over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

The following four tenses cannot be changed into passive voice.
1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

Ex: They informed him the matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**
Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**
Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds

I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

Previous & Practice Questions

1. Identify the active form of the sentence. ***(TET-2014)***
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.

2. Identify the passive form of the sentence. ***(AP TET-2015)***
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village

3. Identify the correct passive sentence. ***(TS TET-2017)***
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood

4. Identify the correct passive voice for the following sentence.
(TSPSC Gurukulam - 2017)
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport

5. How did you break this glass without using any tool?
(TSPSC Gurukulam - 2017)
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?

6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

శ్రీచక్రపురంలో మహాయాగం

ఆశేష జనవాహిని హాజరై విజయవంతంచేయాలి

ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కిమిడి కళావెంకటరావు





(మనం ప్రతినిధి శ్రీకాకుళం) లోక కళ్యాణం కోసం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేట శ్రీచక్రపురంలో ఫిబ్రవరి నెలలో నిర్వహించే మహాయాగానికి ఆశేష జనవాహిని హాజరై విజయవంతంచేయాలని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు పిలుపునిచ్చారు. మంగళవారం కుంచాలకురమయ్యపేట శ్రీచక్రపురంలో నిర్వహించే మహాయాగ స్థలాన్ని మంత్రి పరిశీలిచి పలు సూచనలు చేసారు. తనయుడు రామ్ మల్లిక్ నాయుడుతో కలిసి మంత్రి కళా రాజరాజేశ్వరీ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. ఆలయ పీఠాధిపతి బాలభాస్కర శర్మ ఆధ్వర్యంలో మంత్రికి శుభాశిస్సులు అందజేసారు. ముందుగా శ్రీచక్రపీఠం ట్రస్టీ ప్రతినిధులు మంత్రికి వేదమంత్రోత్చరణల నడుమ ఘనస్వాగతం పలికారు. ట్రస్టు ప్రతినిధులు పప్పల రాధాకృష్ణ, రమేష్ తదితరులు మహాయాగ వివరాలను, ఆలయ ప్రాశశ్యాన్ని వివరించారు. అనంతరం శ్రీచక్రపురం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. యాగానికి సంబందించి తయారు చేస్తున్న విగ్రహాలను పరిశీలించారు.ఈ మహాయాగంతో జిల్లా ఖ్యాతి ప్రపంచంలో ఇనుపడింప చేస్తుందన్నారు. తొలిసారిగా చేపడుతున్న ఈ బ త్తెర కార్యక్రమం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఎచ్చెర్ల నియోజకవర్గంలో జరుగుతుండడం ఆనందంగా ఉందని మంత్రి సంతోషాన్ని వ్యక్తంచేసారు. . రాష్ట్ర ప్రజలకు ఈ యాగం ద్వారా శుభం కలగాలన్నారు. పిభ్రవరి నెలలో నిర్వహించే ఈ కార్యక్రమంలో అందరూ పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పప్పల రాధాకృష్ణ, పప్పల రమేష్,రాజు, టి. రమేష్, పైడి చందు, సనపల జగన్నాధం, పైడి భాస్కరరావు,నారాయణరావు ఎచ్చెర్ల నియోజకవర్గానికి సంబందించిన పలువురు టిడిపి నేతలు పాల్గోన్నారు.

కరుణించి కాపాడమ్మ గంగమ్మా !



భీమునిపట్నం, మనం న్యూస్: సముద్రంలోకి వేటకు వెళ్లిన మత్స్యకారులకు పుష్కలంగా మత్స్య సంపద లభించాలని, ప్రమాదకర విపత్తుల నుండి కాపాడాలని కోరుతూ ఎగువపేట గ్రామాభివద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మత్స్యకారులు గంగాదేవి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పసుపు, కుంకుమ,పాలు మిశ్రమాలతో కలిపిన నీటి కళశాలతో మత్స్యకార మహిళలు ఊరేగింపుగా ఎగువపేట పోలమాంబ గుడి చదును నుండి బయలుదేరి గంటస్తంభం, బస్ స్టాండ్ మీదుగా పోలమాంబ గుడికి చేరుకొని పూజలు నిర్వహించి సముద్ర తీరంలో గంగమ్మకు కళశాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివద్ధి సేవా సంఘం అధ్యక్షులు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నరసింగరావు, కార్యదర్శి వాసుపల్లి కొండ బాబు, గ్రామ పెద్దలు వాసుపల్లి గరగయ్య, మారుపిల్లి అప్పన్న, ముగి నూకరాజు, అల్లిపిల్లి గురువులు, పుక్కళ్ళ అమ్మోరు, వాసుపల్లి చిట్టిబాబు, గంటా ఎల్లయ్య, సంఘం సభ్యులు, మత్స్యకార మహిళలు పాల్గొన్నారు.



ఐసిడియస్ నూతన భవనాన్ని ప్రారంబించిన : యనమల

నక్కపల్లి మనం న్యూస్ జనవరి 2 : మండలంలో ఐసిడిఎస్ నూతన భవనాన్ని రాష్ట్ర ఆర్ధిక శాఖ మంత్రి యనమల రామకృషుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజయ్యారు. ముందుగా కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు ఐసిడియస్ పిడి చిన్మయి, పివో శారదాదేవి, అంగన్వాడీ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్యెల్యే వంగలపూడి అనిత మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో భాగంగా నక్కపల్లి, యస్.రాయవరం, పాయకరావుపేట మండలాల అంగన్వాడీ కార్యకర్తలు ఈ కేంద్రాల్లో ఉంటారని మంత్రికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జెసి సృజన, ఆర్డివో కోరాడ సూర్యారావు, నియోజకవర్గపు ప్రత్యేకాధికారి పుష్పమణి, ఎంపిడివో పిడుగు ఉమామహేశ్వరరావు, తహశీల్దార్ రాణి అమ్మాజీ, ఎంపిపి లావణ్య, వినోద్‌రాజు, జెడ్పిటిసి రాగిణి వెంకటరమణ, జిల్లా కోఆప్షన్ మెంబర్ కొప్పిశెట్టి కొండబాబు, తేదాపా నాయకులు మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, కురందాసు నూకరాజు, దేవవరపు శివ, లాలం కాశీనాయుడు, కొప్పిశెట్టి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

వంశధార జిల్లా జీవ నాడి

రైతులు మూడు పంటలు పండించే అవకాశం

కృషి చేసిన జిల్లా రధసారధులకు మంత్రి సత్కారం





(మనం ప్రతినిధి శ్రీకాకుళం) వ్యవసాయ ఆధారిత జిల్లాగా శ్రీకాకుళం రైతాంగానికి వంశదార జిల్లా జీవ నాడిగా నిలుస్తుందని ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేసేందుకు ఉన్న ఇబ్బందులను అడ్డంకులను తొలగించి ప్రాజెక్టును వేగవంతంగా పూర్తిచేసేందుకు జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి , జేసి కె.వి.ఎన్.చక్రదరబాబుల కృషి ఎంతగానో ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కితాబునిచ్చారు. మంగళవారం శ్రీకాకుళం రూరల్ మండలం బైరి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమానికి హాజరైన మంత్రి వంశదార ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ జిల్లా రైతాంగానికి మూడు పంటలు పండించే అవకాశం వంశదార ప్రాజెక్టుతో సాకారం అవుతుందన్నారు. గతంలో జిల్లాకు మంత్రిగా వ్యవహరించిన ధర్మాన ప్రసాదరావు వంశదార ప్రాజెక్టు కోసం రూ 970 కోట్లు తెచ్చి మంచి ఉద్దేశ్యంతో ప్రాజెక్టు నిర్మాణానికి చేపట్టించినప్పట్టకీ పూర్తిచేయలేకపోయారని వంశదార ప్రాజెక్టు పూర్తికి ం 19 గ్రామాలకు చెందిన నిర్వాశితులను కాళీచేయాల్సి ఉందని టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టును పూర్తిచేసేందుకు 17 సార్లు తాను సమావేశమయ్యానని మంత్రి అచ్చెన్న తెలిపారు. అయినప్పట్టకీ ఖాళీ చేయించలేకనపోయాననే ఆవేదన మిగిలిందని 6700 కుటుంబాల 6800 ఇళ్లు ప్రాజెక్టు కొసం ఖాళీ చేసి ఇచ్చేందుకు అవసరమైన నిధులు తెచ్చినప్పట్టకీ వీటికి నిర్వాశితులకు ఇవ్వడంలో జాప్యం జరిగిందని ఇందుకోసం రూ 465 కోట్లు జిల్లాకు తెచ్చానని వివరించారు. తిరిగి పనులు చేపడితే కొంత మంది కావాలని వివాదాలు సృష్టించి సమస్యను జఠిలంచేసారని ఈ దశలో వంశదార ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులను జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి, జేసి కె.వి.ఎన్.చక్రదరబాబులు నిర్వాశితులను ఒప్పించి తొలగించడంలో ఎంతగానో కృసిచేసారన్నారు. ఈ ఏడాది మార్చి నాటికి వంశదారను జాతికి అంకితంచేస్తానని ఒకటి రెండు నెలలు ఆలస్యమైన జూన్ నాటికైనా వంశదార జలాలను జిల్లా రైతాంగానికి అందిస్తామన్నారు వంశదార నాగావళి నదుల అనుసంధానం చేపడతామని రైతాంగానికి మేలు చేసే అన్ని కార్యక్రమాలు ఈ ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. ఈ ఏడాది 16 శాతం వర్షపాతం నమోదైందని తక్కువ వర్షపాతం నమోదైనప్పట్టకీ దేవుని కృపవల్ల పంటలు సమృద్ధిగా పండాయని ఇందుకు ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు ఉధ్యమస్పూర్తితో జిల్లాలో చేపట్టిన నీరుచెట్టు పథకం ఎంతగానో దోహదపడిందని కాలువలు చెరువులు ద్వారా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భూగర్భ జలాలను సంరక్షించుకోగలిగామన్నారు. అనంతరం కలెక్టర్, జేసిలను మంత్రి సాలువాను కప్పి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.